




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 311 | ది. 9-2-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## అనపర్తి ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు



**తూర్పుగోదావరి జిల్లా,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఓ వివాహానికి హాజరయ్యారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడు మనోజ్ రెడ్డి వివాహం నేడు హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రబాబు విచ్చేశారు. వధూవరులు సుమేఘా రెడ్డి, మనోజ్ రెడ్డిలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు రాకతో పెళ్లి వేడుకలో భారీ కోలాహలం నెలకొంది.

# ప్రధానిపై నమ్మకంతోనే ఢిల్లీలో బీజేపీకి పట్టం

- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు

- ఢిల్లీ ప్రజల ఆకాంక్షలను ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- సంక్షేమం పేరుతో అవినీతి చేస్తున్నవారిని ప్రజలు తిరస్కరిస్తున్నారు.
- సమర్థ, సుస్థిర, విజనరీ పాలనతోనే ప్రజల జీవితాల్లో మార్పులు
- ఒకే పార్టీ, ఒకే నేత వరుసగా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలు
- 2047 నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం మన ఏపీలోనే
- విలువలు లేని వారు విలువల గురించి సబబు కాదు
- ప్రజలిచ్చిన తీర్పును జగన్ గౌరవించడం లేదు...అహంకారంతో వ్యవహరిస్తున్నారు
- ప్రజల సౌకర్యార్థం తెచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌పైనా నోటికొచ్చిన మాటలు
- ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంపై హర్షం వ్యక్తం చేసిన సీఎం



**అమరావతి,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఢిల్లీ ప్రజలు బీజేపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారు. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వానికి, సుస్థిర పాలనకు పట్టం కట్టారు. ఇది దేశ ప్రజలందరి గెలుపు. గత ఐదేళ్లలో ఏపీలో, ఢిల్లీలోని ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌పై కాటేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉండవల్లి నివాసంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపుపై హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని మోదీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మనదేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు.

**పీపుల్స్ ఫస్ట్ నినాదానికి ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ..** ప్రపంచంలో ఎక్కడికిపోయిన మనది భారతదేశం అంటాము. ఢిల్లీ రాజధాని అని చెబుతాము. ఎవరైనా సరే మంచి భవిష్యత్ , అవకాశాల కోసం రాష్ట్ర రాజధాని , దేశ రాజధానికి వెళ్లాలనుకుంటారు. కానీ వెదర్ పొల్యూషన్ , పొలిటికల్ పొల్యూషన్ కారణంగా ప్రజలు ఢిల్లీకి వెళ్లడం మానేసి ఇతర ప్రాంతాలకు వెళతున్నారు. ఒకప్పుడు ప్రతిరోజూ బీహార్ నుంచి ఢిల్లీకి కార్మికులు వెళ్లేందుకు ట్రైన్ ఉండేది. కొన్నేళ్లుగా వారు ఢిల్లీకి రావడంలేదు. ఒక్కోసారి పరిస్థితులు తారుమారు అవుతాయి అనడానికి ఢిల్లీనే ఉదాహరణ. ప్రపంచంలో ఎక్కడైన పీపుల్స్ ఫస్ట్ నినాదమే పనిచేస్తుందనడానికి ఈ ఢిల్లీ ఎన్నికలే ఉదాహరణ. అభివృద్ధి జరగితే సంపద సృష్టించవచ్చు. సంపద వస్తే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయం ఖర్చు పెడితే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చు. తలసరి ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చు. గుడ్ గవర్నెన్స్, గుడ్ పాలిటిక్స్ ఎంతో ముఖ్యం. మన దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34 సంవత్సరాలు అయింది. అంతకుముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీష్ పాలన అమలయ్యేది. మద్రాసు, కలకత్తా ఇలా ప్రెసిడెన్సీలు ఉండేవి. హైదరాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు ఉండేవి. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంస్కరణలకు ముందు మన గ్రోత్ రేటుపై ప్రపంచం ఎగతాళి చేసేది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహరావు ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. అందరికీ సమాన అవకాశాలు వచ్చాయి. 1995లో మహారాష్ట్ర స్థూల రాష్ట్ర ఉత్పత్తి 55 బిలియన్ యూస్ డాలర్లు.. అది 2024 నాటికి 490 బిలియన్ యూస్ డాలర్లు అయ్యింది. అంటే 9 రెట్లు వృద్ధి చెందింది. గుజరాత్ ...24 బిలియన్ యూస్ డాలర్లు కాగా ఇప్పుడు 370 బిలియన్ యూస్ డాలర్లు ...అంటే 15 రెట్లు పెరిగింది. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో 3000 డాలర్ల తలసరి ఆదాయం ఉంది. 1995లో ఆర్థిక సంస్కరణలు రాగానే టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్లాము. జనాభా ,నియంత్రణపైనా దృష్టి పెట్టాము. పబ్లిక్ పాలసీలు తెచ్చాము. పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడ్డాము. ఐటీని ప్రమోట్ చేశాము. అదే సమయంలో సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతో అభివృద్ధి చేశాము. సుస్థిర పాలన, సమర్థ నాయకత్వంతోనే గుజరాత్ లో వృద్ధి రేటు పెరిగింది.

**1995 నుంచి 2024 వరకు సీఎం వివరించిన వివిధ రాష్ట్రాల జీఎస్డీపీ వివరాలు..** దేశానికి సరైన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ మోదీ నాయకత్వంలో మన దేశం అభివృద్ధిలో నెంబర్ వన్ అవుతుంది. కొందరు సంక్షేమం ఇస్తున్నామని మాయమాటలు చెబుతూ అవినీతి చేస్తున్నారు. దీంతో ప్రజలు వారిని తిరస్కరిస్తున్నారు. ప్రశ్నిస్తే ఎదురు దాడు చేయడం, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా అవమానించడం చేస్తున్నారు. దానికి ఏపీ, ఢిల్లీనే ఉదాహరణ. ఢిల్లీలో సరైన విద్యావకాశాలు లేవు. ఆస్పత్రులు లేవు. మంచినీరు, డ్రైనేజ్ వాటర్ కలిసిపోయే పరిస్థితి. ఢిల్లీ మొత్తం గార్బేజ్ గా మారింది. యమునా పొల్యూషన్ తో నిండిపోయింది. ప్రపంచంలోనే పొల్యూటెడ్ సిటీ ఢిల్లీ. ఒకప్పుడు దేశానికి సైన్యమంతా పంజాబ్ నుంచే వచ్చేవారు. దేశానికి కావాల్సిన ధాన్యం, గోధుమలు సరఫరా చేసేవారు. ఆ రాష్ట్రంలో ఐదు నదులు ఉన్నాయి. కానీ నేడు పంజాబ్..డ్రగ్స్ మయమైంది. ప్రతిరోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ చికిత్స కోసం వచ్చే రోగుల కోసం ఒక రైలే వస్తోంది వస్తోంది.

# ఢిల్లీలో బిజెపి విజయం.. ఏపీ పై పెను ప్రభావం.. ఆ పార్టీకే నష్టం!



**అమరావతి,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఢిల్లీలో ఘన విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అక్కడ అధికారం దక్కించుకుంది. అదే స్ఫూర్తితో మిగతా రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలని చూస్తోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని విస్తరించాలని తప్పకుండా భావిస్తుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పై ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ప్రస్తుతం మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. టిడిపి ఆధ్వర్యంలో కూటమి పాలన సాగిస్తోంది. అయితే ఒక వైపు కూటమితో ఉంటూనే మరోవైపు సొంతంగా ఎదగాలని చూస్తోంది. ఈ క్రమంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి వీలైనంత ఎక్కువ సీట్లు పొందాలి అన్నది బిజెపి ప్లాన్ గా తెలుస్తోంది.

**భవిష్యత్తులోఒక్క జనసేనతో వెళ్లాలన్నదే ప్లాన్..** వాస్తవానికి ఏపీలో జనసేనతో కలిసి వెళ్లాలన్నది ప్రారంభం నుంచి బిజెపి చేసిన ఆలోచన. అయితే టిడిపి లేనిదే అధికారం అసాధ్యమని జనసేన భావించింది. అదే విషయాన్ని బిజెపికి చెప్పడంతో మూడు పార్టీల పొత్తుకు అంగీకారం కుదిరింది. అయితే భవిష్యత్తులో కేవలం జనసేనతో మాత్రమే ముందడుగు వేయాలని బిజెపి చూస్తోంది. ఇప్పటికే దేశంలో ఇండియా కూటమి బలం తగ్గుతోంది. ఇటువంటి తరుణంలో తెలుగుదేశం పార్టీ లాంటి పెద్ద ప్రాంతీయ పార్టీని సమన్వయం చేసుకోవాలని చూస్తోంది. ఒకవేళ తెలుగుదేశం పార్టీ ఎదురు తిరిగితే మాత్రం నిర్వీర్యం చేసే ప్లాన్ కూడా బిజెపి వద్ద ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఆ మూడు పార్టీలు కలిసి సాగితేనే వారికి బలం. లేకుంటే ఇబ్బందికరమే.

**ఒడిస్సా ఉదంతమే ఉదాహరణ..** అయితే ఒడిస్సా ఉదాంతాన్ని తీసుకుంటే బిజెపి ప్లాన్ ఒకలా ఉండదు. 25 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా నవీన్ నేతృత్వంలోని బి జె డి తో కొనసాగింది బిజెపి సఖ్యత. కానీ ఈ ఎన్నికల్లో అనూహ్యంగా ఒంటరి పోరుకు సిద్ధపడింది బిజెపి. పరిస్థితి తనకు అనుకూలంగా ఉన్న సమయంలో పావులు కదిపింది. సొంతంగా పోటీ చేసి అధికారంలోకి రాగలిగింది. సార్వత్రిక ఎన్నికల్లో అసలు బీజేడీకి స్థానం లేకుండా చేసింది. ఆ పార్టీకి ఒక్క సీటు రాకుండా పట్టు బిగించింది. మొత్తానికి అయితే ఒడిస్సా ఉదంతం ఏపీకి ఒక ఉదాహరణ. అయితే తాజాగా ఢిల్లీలో గెలిచి మంచి ఊపు మీద ఉన్న బిజెపి తప్పకుండా దక్షిణాది రాష్ట్రాలపై పడుతుంది. అందులో ముందుగా ఏపీ ఉంటుందన్నది విశ్లేషకుల అభిప్రాయం.

**చివరి నిమిషంలో అంచనా వేసి..** ఏపీలో ఇప్పుడు బిజెపి క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. అయితే కేంద్రంలో టిడిపి మద్దతు ఆ పార్టీకి అవసరం. అందుకే ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటుంది. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా బిజెపి అడుగులు వేయనుంది. అప్పటివరకు తెలుగుదేశం పార్టీకి డోకా లేదు. ఒకవేళ టిడిపి కూటమికి ప్రజల్లో ఆదరణ తగ్గితే.. కేవలం జనసేనతో మాత్రమే బిజెపి అడుగులు వేసే ఛాన్స్ కూడా ఉంది. మరోవైపు వైసీపీ ఆప్షన్ ఎలానూ ఉంది. అందుకే ఇప్పుడు బంతి బీజేపీ కోర్టులో ఉంది. ఏపీ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకునేందుకు అయినా బిజెపి వెనుకడుగు వేయదు. అదే సమయంలో చంద్రబాబు లాంటి నేతను తక్కువగా కూడా అంచనా వేయదు. చూడాలి మరి ఏపీలో భవిష్యత్తు రాజకీయం ఎలా ఉంటుందో..

# రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు అనుకూలమైన వాతావరణం ఉంది: కేటీఆర్

- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందన్న కేటీఆర్
- వికారాబాద్‌లో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా కలిసి పని చేయాలని సూచన
- కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అని విమర్శ



**హైదరాబాద్,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) అనుకూలమైన వాతావరణం ఉందని, ముఖ్యమంత్రిగా కె. చంద్రశేఖర రావు తిరిగి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే పది, పదిహేను రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వికారాబాద్‌లో ఆరు జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని, గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పార్టీలోని వారంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, అలా చేయని పక్షంలో నష్టపోయేది మనమేనని ఆయన అన్నారు. లేకుంటే మనమే నష్టపోతామని అన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుండి ఎన్నికైన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి సాధించింది శూన్యమని ఆయన విమర్శించారు.




# శ్రీమత్ చౌడేశ్వరి దేవి మహోత్సవాలకు ముస్తాబవుతున్న బ్రహ్మపురం






**పెడన,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** దేవాంగ కుల దేవత మాతృకం శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మ హొత్సవాలు ఈనెల 10 నుండి 13వ తారీకు వరకు పట్టణంలో గల స్థానిక బ్రహ్మపురములో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థానం వద్ద జరుగునని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యొక్క ఉత్సవాలు స్థానిక బ్రహ్మపురములో జరిగి సుమారు 16 సంవత్సరాలు గడిచిందని, మరల ఈ యొక్క ఉత్సవాలను ఊటుకూరి ఏకనాథ్ సుధీర్ కుమార్ హేమ కనకదుర్గ నాగరాణి దంపతులు పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు పట్టణము నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి దేవాంగ కులస్తులు భారీగా తరలి వస్తారు. ఈ ఉత్సవాలు 10 వా తారీకు తెల్లవారుజామున( ఆన పూజ)తో ప్రారంభం అయ్యి, అదేరోజు సాయంత్రం ఏడు గంటలకు పట్టణమంతా కుమారకం ఊరేగింపు నిర్వహించి, రాత్రి తెల్లవారితే బుధవారం11 వ తారీకు మాఘ శుద్ధ పూర్ణిమ( జయవారం) రాత్రి 12 : 55 నిమిషాలకు నాగ పడిగ రక్షతో అమ్మవారి జ్యోతి ప్రజ్వలన చేసి పట్టణ ప్రధాన రహదారుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో దేవాంగ కుల భక్తులు ఆ జ్యోతి ముందు అలుగు సేవ ( కత్తులతో పరాకు) రక్త తర్పణ, భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఈ అలుగు సేవా నిర్వహించే భక్తులు అదే రోజు చన్నీటి తలస్నానం చేసి పంచె ధరించి కాలికి గజ్జి కట్టి కళ్ళకు కాటుక పెట్టి బుగ్గన చుక్క పెట్టి పెళ్లి కొడుకు వలె ముస్తాబయి అమ్మవారి ముందు పరాకు కత్తులతో అలుగు సేవను నిర్వహిస్తూ "అలా శాంభమే" రక్షించు తల్లి అని పలుకుతూ ఉంటారు. బ్రహ్మపురం నుండి పట్టణ ప్రధాన రహదారి మీదుగా స్థానిక స్టేట్ బ్యాంక్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో అమ్మవారి జ్యోతి నీ నిలబెట్టి అక్కడ అంగరంగ వైభవంగా అలుగు సేవా నిర్వహిస్తూ భారీ బాణాసంచితో ఊరేగింపు నిర్వహిస్తారు. ఊరేగింపు అయిన మనసుటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఆ ప్రాంత పురవీధుల్లో సుమారు 25 వేల మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం మురుసటి రోజు అనగా 13వ తేదీన మధ్యాహ్నం కూడా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి, అదే రోజు సాయంత్రం 7 : 45 నిమిషాలకు శ్రీమత్ చౌడేశ్వరి దేవి నగరోత్సవము అనగా (కత్తుల ఊరేగింపు) కార్యక్రమాన్ని నిర్వహించి స్వస్తి పలుకుతారు. యొక్క కార్యక్రమాలకు చుట్టుప్రక్కల జిల్లాల నుండి మరియు గ్రామాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శించుకుని ఆమె కృపాకటాక్షాలు పొందుతారు.

# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ విజేతకు మంత్రి సుభాష్ ప్రశంసలు

● భారతదేశం కీర్తి నిలిపావంటూ కితాబు



**రామచంద్రపురం,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో మూడు పతకాలు సాధించిన నిహారిక ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో రామచంద్రపురం పట్టణానికి చెందిన కారుమూరి నిహారిక అత్యంత ప్రతిభ చూపించి ప్రథమ స్థానంలో రెండు బంగారు పతకాలు,ఒక వెండి పతకం సాధించి భారతీయ పతాకాన్ని రెపరెపలాడించింది. కొన్ని రోజుల క్రితం జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు సన్నద్ధమవుతున్న నిహారిక ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కిక్ బాక్సింగ్ శిక్షణకు అవసరమయ్యే కోచింగ్ కిట్టు కోసం మంత్రి సుభాష్ గారు రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించి,ఆశీర్వదించి, ప్రోత్సహించిన సంగతి తెలిసిందే.మంత్రి సుభాష్ మంచి మనసుతో ఇచ్చిన ఆర్థిక సహాయం,ఆశీస్సులుతో పాటు,క్రీడాకారిణి నిహారిక పట్టుదల,క్రీడా స్ఫూర్తి మూడు పతకాలు సాధనకు దోహదపడ్డాయి.గెలిచిన పతకాలతో నిహారిక రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నివాసం వద్దకు వచ్చి ఆశీస్సులు తీసుకుని, తన ఆనందాన్ని మంత్రి సుభాష్ తో పంచుకుంది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ నిహారికను అభినందించారు. రామచంద్రపురం పేరు ప్రఖ్యాతులు అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టావు అంటూ ప్రశంసల జల్లు కురిపించారు. భవిష్యత్తులో దేశం కోసం మరిన్ని పతకాలు సాధించాలని,భవిష్యత్తు కార్య సాధనలో తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.మంత్రి సుభాష్ ప్రోత్సాహం, సహకారం పట్ల నిహారిక కుటుంబ సభ్యులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# కవి సోమన్న "హృదయ రాగాలు" పుస్తకావిష్కరణ..





**కడప,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న 63వ పుస్తకం "హృదయ రాగాలు" అవనిగడ్డ శాసన సభ్యులు డా.మండలి బుద్ధ ప్రసాద్, ఉపకులపతి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యా లయం, హైదరాబాద్ ఆచార్య వెలదండ నిత్యానంద రావు,ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి , జింక సుబ్రహ్మణ్యం,ప్రసిద్ధ తెలుగు సినీ నటుడు శివకృష్ణ మరియు విచ్చేసిన అతిరథ మహారథుల చేతుల మీద ఐ.ఎం. ఎ హాల్, శంకరాపురం,కడపలో ఘనంగా ఆవిష్కరించారు. పిదప ఈ పొత్తాన్ని యల్లాప్రగడ నరసింహ సాయి గారికి అంకితమివ్వడం జరిగింది. అనంతరం జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న,రమారమి 6 వసంతాల కాల వ్యవధిలో 64 పుస్తకాలు రచించి,పలు చోట్ల వాటిని ఆవిష్కరించిన గద్వాల సోమన్న అవిరళ కృషిని గుర్తించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి. కె.చదువులబాబు, కవి,కళాకారుడు కె.వి.నాగేశ్వరయ్య, కొప్పుల ప్రసాద్,జహీర్ మరియు అతిరథ మహారథులు పాల్గొన్నారు. పురస్కార గ్రహీత గద్వాల సోమన్న ను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# పట్టభద్రులకు షరీఫ్ గెలుపు ద్వారానే న్యాయం




**కాకినాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీ చేస్తున్న హసన్ షరీఫ్ గెలుపు ద్వారానే పట్ట బద్రులకు న్యాయం జరిగిందని పలువురు వక్తలు తమ అభిప్రాయంను వ్యక్తం చేశారు. శనివారం కాకినాడలోని గాంధీభవన్లో పలు ప్రజాసంఘాల నాయకులు ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో సామాజిక పరిణామం మన బాధ్యత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొని స్వతంత్రంగా పట్టభద్రులు స్థానానికి పోటీ చేస్తున్న షరీఫ్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. శాసనమండలికి జరుగుతున్న ఎన్నికల్లో మెరుగైన సమాజ నిర్మాణానికి నాంది పలకాలని అది షరీఫ్ గెలుపు ద్వారానే సాధ్యమవుతుందని వారు తమ అభిప్రాయంను వ్యక్తం చేశారు. కాకినాడ పరిసర ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ కంపెనీలో 75% ఉద్యోగాలు స్థానిక పట్టబద్రులకే ఇవ్వాలని గత ప్రభుత్వం తెచ్చిన చట్టం పూర్తిగా అమలు చేస్తానని షరీఫ్ పేర్కొన్నారు. అలాగే విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా తన గొంతును మండలిలో వినిపిస్తానని షరీఫ్ చెప్పారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాలకు చెందిన నాయకులు ఎండి ఎజాజుద్దీన్, షేక్ బషీర్ అయి తా బత్తుల రామేశ్వరరావు, అనంతలక్ష్మి,సుధాకర్, మహదేవ్, నరేష్, మధు తదితరులు పాల్గొన్నారు. సోమవారం షరీఫ్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరవ్వాలని వారు పిలుపునిచ్చారు.

# 12వ తేదీన దహించు అగ్ని వాగ్దాన ఆశీర్వాద కూడిక

## డా.థామస్,డా.షీబా థామస్,సిస్టర్ కరిష్మా, క్యాథరిన్ రాక



**కాకినాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** దహించు అగ్ని మినిస్ట్రీస్ రాజమండ్రి వారి అధ్వర్యంలో కాకినాడ పాత బస్ స్టాండులో గల అంబేద్కర్ భవన్ లో ఈ నెల 12వ తేదీ బుధవారం సాయంత్రం 6గంటలకు వాగ్దాన ఆశీర్వాద కూడిక నిర్వహిస్తున్నట్లు దహించు అగ్ని పాస్టర్లు, దునామిస్ స్టూడెంట్స్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కూడికలో దహించు అగ్ని మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డా.థామస్,షీబా థామస్ ముఖ్య అతిథులుగా పాల్గొని వాఖ్య సందేశం అందించి,ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారని తెలిపారు.అలాగే సిస్టర్ కర్మిషా,క్యాథరిన్ సుమధుర గీతాలు ఆలపిస్తారన్నారు.ఈ కూడికలో కాకినాడ పరిసర ప్రాంతాల ప్రజలు ,దైవ సేవకులు పాల్గొని దైవాశీర్వాదాలు పొందాలని వారు కోరారు.

# డీల్లీ లో బీజేపీ విజయం పై ఆర్ ఎస్ ఎస్ నాయకుని హర్షం



**పెడన,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఢిల్లీ లో 27 సంవత్సరాల తరువాత బీజేపీ అధికారంలోకి రావడం పట్ల పెడన నియోజకవర్గం గూడూరు మండలం ఆర్ వి పల్లి గ్రామానికి చెందిన ఆర్ఎస్ఎస్ నాయకుడు ఆ గ్రామ సర్పంచ్ రాజులపాటి జమదగ్ని శనివారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. జరిగిన ఎన్నికల్లో ఆప్ అధినేత కేజరివాల్ తో పాటు కీలక నేతలు సైతం ఓటమి చెందిన విషయాన్ని గమనించాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అయితే ఒక్క సీటుతోనే సరిపెట్టుకోవలసి వచ్చింది అన్నారు. 48 స్థానాలతో బిజెపి భారీ విషయాన్నీ చవిచూసిందని జమదగ్ని అన్నారు.డిల్లీ ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వంపై విశ్వాసాన్ని కనపరిచారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రానికి అయినాబీజేపి నాయకత్వమే శరణ్యమన్నారు. భారీ విజయాన్ని సాధించిన బిజెపి నాయకత్వాన్ని ఆయన అభినందించారు.

# ఆలయ పునః ప్రతిష్ట ఎంతో ఆనందంగా ఉంది



**కాకినాడ రూరల్,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** 60 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ భూతనీల అలివేలు మంగా సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పున:ప్రతిష్ఠా కార్యక్రమం తమ చేతుల మీదుగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని భాజపా ,జిఎస్ఆర్ కన్ స్ట్రక్షన్స్ అధినేత గీసాల శ్రీనివాసరావు పేర్కొన్నారు.కాకినాడ ఇంద్రపాలెం రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ భూతనీల అలివేలు మంగా సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పున:ప్రారంభ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు గీసాల శ్రీనివాసరావు బుజ్జమ్మ దంపతుల చేతుల మీదుగా పూజాది కార్యక్రమాలు, హెూమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి , ఎమ్మెల్యే తనయుడు,జనసేన పార్టీ యువ నాయకులు పంతం సందీప్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గీసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు 60 ఏళ్ళ చరిత్ర కలిగిన ఈ ఆలయ పున:ప్రతిష్ఠ కార్యక్రమం తమ చేతుల మీద జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 1965 సంవత్సరంలో స్థాపింపబడిన ఈ దేవాలయం రోడ్డు విస్తరణలో భాగంగా కొంతమేర పక్కకు జరపడం జరిగిందని, తదుపరి కొంత కాలానికి ఆలయం శిధిలావస్థకు చేరడంతో భక్తులు, దాతలు, ప్రజాప్రతినిధుల సహకారంతో మరల నూతన ఆలయాన్ని పున:నిర్మించుకుని నేడు స్వామి వారికి ప్రాణ ప్రతిష్ఠ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ శాస్త్రోక్తంగా పూజాధి కార్యక్రమాలు, హెూమాలు నిర్వహించి స్వామి వారికి ప్రాణప్రతిష్ఠ చేయడం జరిగిందని,ఆలయ పున:నిర్మాణం పురస్కరించుకుని వేలమందికి అన్నప్రసాద వితరణ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భూముల క్రమబద్ధీకరణకు ఇలా దరఖాస్తు చేసుకోండి

● రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జి.జయ లక్ష్మి ● మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణకు రంగం సిద్ధం ● వేగంగా, ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన రెవిన్యూ యంత్రాంగం



**అమరావతి,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈజీగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది. ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జి.జయ లక్ష్మి తెలిపారు. జిఓ నెంబర్ 30ని అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడతామని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని ఛీఫ్ కమీషనర్ వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్ధశించిన ధృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఆదేశాల మేరకు సిసిఎల్ఎ అధికారులు అత్యంత వేగంగా, ప్రామాణిక మైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్దీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్దీకరించుకోవలసి ఉంటుంది. అందుకు సిద్ధంగా లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని జయలక్ష్మి స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ. 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని జయలక్ష్మి వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌కు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జయలక్ష్మి కోరారు.

# శ్రీ వేనూతల కాటమరాజు స్వామి ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొనండి

● ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఏరీక్షన్ బాబు కు యాదవ సంఘ ప్రముఖులు పి ఎల్ పి యాదవ్, గుమ్మ గంగరాజు ల వినతి



**మార్కాపురం,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఈ నెల 10వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ వేనూతల కాటమరాజు స్వామి ఆలయం వద్ద భోజనశాల శంకుస్థాపనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుటకు గాను రావలసినదిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఎరీక్షన్ బాబు ని జాతీయ యాదవ సంఘం నాయకులు పి ఎల్ పి యాదవ్ గుమ్మ గంగరాజు యాదవ్ తదితరులు ఆహ్వానించారు. శనివారం సాయంత్రం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని దేవరాజు గట్టు పాముల పోలరాజు స్వగృహంలో తేనీటి విందుకు హాజరైన ఎలక్షన్ బాబు ని కలిసి ఆహ్వానించడం అయినది. ఆలయం వద్ద విద్యుత్ శాఖ అధికారులకు మరియు గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులకు చేయవలసిన పనుల గురించి పరిశీలన చేయుటకు సోమవారం ఉదయం తనతో పాటు రావాల్సిందిగా ఆయన ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. మార్చి నెలలో జరగనున్నటువంటి శ్రీ కాటమరాజు తిరుణాల సందర్భంగా వివిధ శాఖల అధికారుల సహకారంతోటి వివిధ గ్రామస్తుల సహకారంతోటి తిరుణాలను అంగరంగ వైభవంగా నిర్వహించుటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని ఆయన హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లాతో పాటు చుట్టుపక్కల ఏ జిల్లాలో కూడా జరగనంత పెద్ద స్థాయిలో కాటంరా స్వామి తిరుణాల ఉంది. ఎలక్షన్ బాబు ని ఆహ్వానించిన వారిలో కాటమరాజు దేవస్థాన బాధ్యులు మృతి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, మెట్ల చెంచయ్య యాదవ్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్, పాముల పోలరాజు యాదవ్ పాల్గొన్నారు.

# చింతపాడు జడ్పీ స్కూల్లో బాలోత్సవం

● విజేతలకు బహుమతులు పంపిణీ





**ఏలూరు, ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** బాలోత్సవాల్లో విద్యా సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలలో రెండు రోజులు ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు మానవత స్వచ్ఛంద సంస్థ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా డైరెక్టర్లు దూలం వాసవి, కనకదుర్గ , సత్య ప్రభ, గోపాలకృష్ణ మరియు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్లెపాలెం నందు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రఘురామరాజు




**కృత్తివెన్ను,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** మండలంలో గల పల్లెపాలెం గ్రామం నందు ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పెడన నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల అనుసారం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా రఘురామరాజు ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు గ్రాడ్యుయేట్ ఓటర్లంతా తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకెపై వేసి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని ప్రచారం చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో మండల కూటమి నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో ఇక ఏ ఎన్నిక జరిగినా విజయం బిజెపిదే.

-బిజెపి నేత ఎం. రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ):**మహానేత నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగరేసిన సందర్భంగా మియాపూర్ బస్ డిపో ఎదుట కార్యకర్తలు ,నాయకులతో కలిసి విజయోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తినలో కాషాయజెండా ఎగరవేయటం చాలా ఆనందంగా ఉందన్నారు,27 సంవత్సరాల తరువాత ఈ ఎన్నికల్లో గెలిచమని,ఈ గెలుపు భారతీయ జనతా పార్టీ లో నూతనోత్సాహం నింపిదన్నారు,సమయం పట్టచ్చేమో గాని అవినీతి మీద నీతి విజయం సాధిస్తుందని, స్కాం లు చేసే వాళ్ళకి ఇది ప్రజలు ఇచ్చిన చెంపపెట్టు లాంటి తీర్పు అని అన్నారు,ఇక తెలంగాణలో కాషాయజెండా ఎగరావేయటమే లక్ష్యమని, తెలంగాణ లో ఏ ఎన్నిక జరిగినా భారతీయ జనతా పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు,కార్యకర్తలు, నాయకులు,అభిమానులు అందరూ సిద్ధంగా ఉండాలని కాషాయజెండా ఎగరేసేవరకు శ్రమిద్దామని బిజెపి నేత ఎం రవికుమార్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు ఫిబ్రవరి 8 (వార్తా ప్రభ)**మండలంలోని పలు వివాహ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. శనివారంతొర్రురు పట్టణంలోని రామా ఉపేంద్ర గార్డెన్ , సన్నూరు క్రాస్ రోడ్డు వద్ద రెడ్డి ఫంక్షన్ హాల్ లో, జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాహం అనేది పవిత్ర బంధమని, దాంపత్య జీవితం ప్రేమ, నమ్మకంతో నిండిపోవాలని ఆకాంక్షించారు. పెళ్లి అనేది కుటుంబాలకు, సమాజానికి మేలుకొలుపు అని, ఈ ఆనంద క్షణాల్లో భాగమవడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు.నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చిన కంటికి రెప్పలా ప్రతి కుటుంబాన్ని కాపాడుకోవడమే నా ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా ధారా సాయి జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 8(వార్తప్రభ):**కూకట్ పల్లీ డివిజన్ యువమోర్చా నాయకుడు దారసాయి జన్మదినం సందర్భంగా శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం రాజేశ్వరరావు దారసాయిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీను, శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**మంచిర్యాల ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి)**మెదక్-నిజామాబాద్ ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలను జిల్లాలో భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తదనగుణంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారుల జాబితా తయారు చేయాలని, పోలింగ్ పర్సనల్, సెక్టార్ అధికారులకు డిస్పాచ్ అండ్ రిసెప్షన్ శిక్షణ అందించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేలా చూడాలని తెలిపారు.

# మల్లికార్జున నగర్ లో యుఎల్ సి సమస్య పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో దశాబ్ద కాలంగా నేను కొన్న యు. ఎల్. సి. సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్లికార్జున నగర్ లో దశాబ్ద కాలంగా నెలకొన్న యు ఎస్ సి సమస్య పరిష్కరించాలని కోరుతూ శనివారం మల్లికార్జున గారు చెందిన బాధితులు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున నగర్ లో నెలకొన్న యు ఎల్ సి సమస్యను పరిష్కరించాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లికార్జున నగర్ లో నెలకొన్న యూ ఎల్ సి సమస్య పరిష్కారానికి 118 జీవోలో యు ఎల్ సి సమస్యను సవరించి పరిష్కారానికి కృషి చేద్దామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బాధితులకు తెలిపారు. అలాగే మల్కాజిగిరి సర్కిల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, మల్లికార్జున నగర్ యు ఎల్ సి బాధితులు అచ్యుతారావు, వెంకటయ్య, గోపాల్ రెడ్డి, పసుమర్తి శేషుబాబు, వాసుదేవరావు, దత్తాత్రేయ, మల్లికార్జున కాలనీ వాస్తవ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పాల్వంచ ప్రెస్ క్లబ్. అప్రతిష్ట పాలయిందట

- ఆరేళ్లుగా జూనియర్ల దే ఏక సభ్య కమిటీ..
- ప్రెస్ క్లబ్ లో జూనియర్ల దే హవా
- సీనియర్లు అంటే చిన్న చూపే
- సభ్య త్వాల పేరుతో మరో దోపిడీ.డబ్బిస్తే ఎలాంటి పనికైనా రెడీ.

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి)** పాల్వంచ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాల్వంచలో గల ప్రెస్ క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పేరుప్రతిష్ట తీసుకొచ్చింది.అంతటి ఘన చరిత్ర కలిగిన ప్రెస్ క్లబ్ నేడు అవహేళనల మధ్య అభాసుపాలవుతున్నది. జర్నలిస్టు సంక్షేమం నిబంధనలను నిక్కచ్చిగా పాటించాల్సిన ప్రెస్ క్లబ్ ఆరేళ్లుగా అడ్డదారిలో ఏకపక్షంగా క్లబ్ ఏర్పాటు చేసుకున్న ఓ ముఠా తామే సర్వస్వం అంటూ వితండ వాదానికి దిగింది సమావేశ సమావేశాలు లేవు సరి కదా క్లబ్ నిర్మాణంలో సేకరించిన ప్రెస్ మీట్ పేరుతో వచ్చిన డబ్బుకు లెక్కలు లేవు ప్రశ్నించే సీనియర్ జర్నలిస్టులపై ఎదురుదాడి తప్ప స్పందన శూన్యం సేకరించిన నిధులకు జవాబు దారితనం లేదు. ప్రశ్నించే సీనియర్ల పై జూనియర్లను ఉసుగొలిపి భయభ్రాంతులకు గురి చేయడం ప్రస్తుత ప్రెస్ క్లబ్ ముఠా చేపడుతున్న దుశ్చర్యకు నిదర్శనం జూనియర్లకు వెనక తతంగమంతా ఆ కొద్ది మంది సీనియర్లదే ప్రెస్ క్లబ్ ఏర్పాటు గతంలో అనుకున్న బైలా ఊసే లేదు నిబంధనలు అనుసరించి కమిటీ ఏర్పాటు చేయాలి ఆ సమయంలో పనిచేసే విలేకరులను కూడగట్టి సమావేశం నిర్వహించాలి మెజారిటీ సభ్యులు తీర్మానం మేరకు ఏడాదికి ఒకసారి కమిటీ ఏర్పాటు చేయాలి ఆరేళ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న ప్రస్తుత ప్రెస్ క్లబ్ లో సీనియర్లు కొందరు నిబంధనలను గాలికొదిలి సరికొత్త వక్ర భాష్యానికి తరలించారు ముగ్గురు సీనియర్ పాత్రికేయులు ముందస్తు ప్రణాళికతో జూనియర్లకు ప్రాతినిధ్యం కల్పించి అడ్డదారులు తొక్కారనే ఆరోపణలు చెక్కర్లు కొడుతున్నాయి. ప్రెస్ క్లబ్ నిర్మాణంలోనూ దోపిడీనే ప్రస్తుత కమిటీకి ముందే ఓ ప్రముఖ విద్యాసంస్థ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని పాత కమిటీకి స్పష్టం చేసింది. ఏమైందో ఏమో కానీ చివరి నిమిషంలో ఆ విద్యాసంస్థ తప్పుకుంది. 817 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిని రెవెన్యూ యంత్రాంగం మూడేళ్ల క్రితం బసవతారక కాలనీ ప్రాంతం బి సి ఎం రహదారి నానుకొని ముళ్ళకంచ ఏర్పాటు చేసింది. అదే ప్రాంతంలో ఉన్న బలమైన సామాజిక వర్గానికి చెందిన ఓ కన్వెన్షన్ పేరుతో భారీ కట్టడం నిర్మించాడు. తన ఎస్టేట్ కి వెళ్లాలంటే దారి లేదు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రెస్ క్లబ్ కీలక బాధ్యులను ఆశ్రయించాడు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంచ మటుమాయ మైందని విమర్శలు ఉన్నాయి బడా



బాబు నిర్మించిన కన్వెన్షన్ దారి ఏర్పాటుకు మార్గం సుగుమం అయింది. ప్రెస్ క్లబ్ కీలక నేతల ద్వారానే తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావించాడు. తదనుగుణంగా షాపులు కలిపాడు. తన పనికి మార్గం సుగమం చేసుకున్నాడు. ఉడత భక్తిగా ప్రెస్ క్లబ్ నిర్మాణం తనకున్న అడ్డదారులన్నీ తొలగిపోవడంతో కన్వెన్షన్ యజమాని ప్రెస్ క్లబ్ నిర్మాణానికి హామీ ఇచ్చాడు. సీనియర్లతో లోపాయికారీ ఒప్పందంతో ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తి చేసి చేతులు దులుపుకున్న ఆరోపణలు వెల్లువెత్తినాయి. అంతేగాక కొంతమంది పాత్రికేయులకు భారీ ఎత్తున నగదు చేతులు మారినట్లు ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. సరికొత్తగా సభ్యత్వాల సేకరణ ప్రెస్ క్లబ్ కు నూతన కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిసారి ఏదో ఒక కొర్రి పెడుతూ ఆరేళ్లు కొనసాగిన కమిటీని కాలం వెల్లదీస్తుంది. కొద్ది రోజులుగా పాత కొత్త సభ్యులంతా కమిటీకి దరఖాస్తులు సమర్పించాలని ఆజ్ఞ జారీ చేసింది.కొత్త సభ్యులు 500 రూపాయలు పాత సభ్యులు రెన్యువల్ 300 రూపాయలు చెల్లించాలని స్పష్టం చేసింది. బుధవారం వరకు దరఖాస్తు సమర్పించని సీనియర్ పాత్రికేయుడైన పాల్వంచ ప్రెస్ క్లబ్ కు సంబంధం లేదనే రీతిలో విస్తృత ప్రచారం చేసింది. దీనితో జూనియర్లతో పాటు సీనియర్లు ఉరుకులు పరుగులు పెట్టారు. దేశంలో ఎక్కడా లేని ఆంక్షలు విచిత్ర ధోరణి పాల్వంచ ప్రెస్ క్లబ్ లో కొనసాగడం విడ్డూరమనే అంటున్న ప్రజానీకం

# ఊసరవెల్లి ప్రసన్నావతారాలు!!

- మోసమే లక్ష్యంగా సేవా,రాజకీయ, మీడియా రూపాల్లో దర్శనం
- ఎన్టీపిసిలో ఉద్యోగాల పేరుతో లక్షల్లో కుచ్చుటోపి
- రెండేళ్ల కిందట 30 మంది నిరుద్యోగుల వద్ద వసూల్
- తిరిగి అడిగితే తప్పించుకు తిరుగుతున్న వైనం
- రాష్ట్ర రాజధానిలో ప్రత్యక్షమై జర్నలిస్టు అవతారం
- శిక్షించే శాఖ పేపర్, కంప్యూటరుకి పని చెబుతుందా?







**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 8 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గం ఎన్టీపీసీ మేడిపల్లి ప్రాంతానికి చెందిన ఊసరవెల్లి ప్రసన్నావతారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మోసమే లక్ష్యంగా సేవా,రాజకీయ, మీడియా రూపాల్లో దర్శనం ఇచ్చి తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఎన్టీపిసిలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాల పేరుతో లక్షల్లో కుచ్చుటోపి పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. గోదావరిఖని ఎన్టిపిసి ప్రాంతానికి చెందిన అక్రమ దందా మోసగాడు నిరుద్యోగులను ప్రసన్నం చేసుకొని సుమారు 30 మంది వద్ద ఒక్కొక్కరి నుంచి రెండు నుండి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేశాడు. అబద్ధాలు చెప్పి, మోసం చేసి కుచ్చు టోపీ పెట్టిన సదరు వ్యక్తి ఇంటికి బాధితులు నిత్యం తిరుగుతున్న వారికి దొరకకుండా తప్పించుకుని తిరుగుతూ ప్రస్తుతం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రత్యక్షమై కొత్తగా జర్నలిస్టు అవతారం ఎత్తాడు. ఫోన్ ద్వారా సంప్రదించి తిరిగి డబ్బులు అడిగితే ఇల్లు గడవడమే కష్టంగా ఉంది ప్రస్తుతానికి జొమాటోలో పనిచేస్తున్నానంటూ మెసేజులు పెడుతున్నాడంటా. ఊసరవెల్లి రంగులు మార్చినట్లు మాటలు మారుస్తూ బొంకుతున్నాడంట. జర్నలిస్టు అయితే సేఫ్ సైడ్ ఉంటుందని భావించాడో ఏమో గానీ ఇలాంటి వారిపై శిక్షించే శాఖ పేపర్ కంప్యూటరుకి పని చెబుతుందా లేదా అని పలువురు ఆసక్తిగా, బాధితులు న్యాయం కోసం గమనిస్తున్నారు. చూద్దాం పార్టీల పేరు చెప్పుకొని, సేవారంగం మాటున సేవ చేసినట్లు బిల్డప్ ఇస్తూ మోసం చేసే మోసగాళ్ళపై ఏ రంగంలో ఉన్నప్పటికి కేసులు నమోదు చేసి ఊచలు లెక్కించే విధంగా కఠినంగా శిక్షించాలని బాధితుల విషయం తెలిసిన వారి డిమాండ్. అలాగే ఎన్టిపిసి సంస్థ సైతం దర్యాప్తు చేసి ఇలాంటి మోసగాళ్లపై సంస్థ నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తారో లేదో వేచి చూద్దాం.

# ఢిల్లీలో కమలం వికాసం ఇబ్రహీంపట్నంలో బిజెపి సంబరాలు




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 08 (వార్తా ప్రభ ప్రతినిధి):**-దేశ రాజధాని ఢిల్లీ లో జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఇబ్రహీంపట్నం గాంధీ బొమ్మ వద్ద రింగ్ సెంటర్ లో మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు చల్లా ఆంజనేయులు అధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా 27 సంవత్సరాలు తరువాత ఢిల్లీ లో కాషాయం జెండా ఎగరడం చాలా సంతోషం అని అన్నారు. 70 సీట్లకు గాను 48 సీట్లు గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలియజేశారు. అవినీతికి అభివృద్ధికి జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు అభివృద్ధిని ఎన్నుకున్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 2047 వికసిత భారత్ లక్ష్యం కి అనుగుణం గా ఢిల్లీ ప్రజలు కూడా మద్దతుగా నిలిచారు,కార్యక్రమం లో కరుకుమల్లి సత్యవతి,నక్క రమేష్,నడకుడిటి కృష్ణంరాజు,రాయపూడి వెంకటరావు, కూనాల యుగంధర్ , కన్నా నాగరాజు,వేమూరి వెంకట్,తివారీ, శిరీష,రాణి,అఫ్తబ్,శ్రీకృష్ణ,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# గోదావరిఖనిలో బిజెపి గెలుపు సంబరాలు!!

ఢిల్లీలో కమలం గెలుపుపై మిఠాయితో వేడుకలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 8 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలో బిజెపి గెలుపు సంబరాలు జరుపుకున్నారు. శనివారం వచ్చిన ఢిల్లీ తీర్పుతో ఆనందంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ప్రజలకు మిఠాయి పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..... నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలందరూ విశ్వసిస్తూ ఎక్కడ ఎన్నికలు జరిగినా కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించడం దేశ అభివృద్ధికి నాంది అని అన్నారు. ఈ వేడుకల్లో రామన్న, నరసయ్య, నవీన్, శ్రావణ్, శివరాం, కిషన్, స్వరూప, శివ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం

- శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన మనోజ్ కుమార్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్.ఓ.సి ద్వారా మంజూరైన 3,00,000/- మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి.ఎం.ఆర్.ఎఫ్-ఎల్.ఓ.సి మంజూరి పత్రాన్ని మరియు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి చరణ్ కాలనీ కి చెందిన భీమ రాజు కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్-ఎల్.ఓ.సి ద్వారా మంజూరైన 1,50,000/- ఒక లక్ష యాబై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి.ఎం.ఆర్.ఎఫ్-ఎల్.ఓ.సి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబాలకి అందచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు.అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాంబయ్య,ఖాసీం,లియాకాత్, శ్రీకాంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి)**భువనగిరి పట్టణ 23వ వార్డు బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జనహృదయనేత భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాచ్, లను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే టై బెల్ట్ బ్యాచ్ లను ధరించాలని ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది బోయవాడ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మేము కౌన్సిలర్ గా గెల్పొందినప్పటి నుండి అనేక రకమైన మౌలిక వసతులను "ప్రొజెక్టర్ డిజిటల్ క్లాస్ రూమ్ లను,విద్యార్థిని-విద్యార్థులకు మోడల్ వాష్ రూమ్స్, మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే వండే విధంగా వంటగదిని,విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వాష్ బేషన్స్, వాటర్ ఫిల్టర్ భువనగిరి పురపాలక సంఘం ద్వారా మరియు ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ ద్వారా కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయించడం జరిగింది, కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ పరమైన మరియు ప్రభుత్వ పరమైన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన 23వ వార్డు ఇందిరానగర్ నుండి ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ 23వ వార్డు అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని వార్డులోని ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుంటూ అట్టి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తారని అన్నారు రానున్న రోజుల్లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉన్నతమైన పదవులను అలంకరించాలని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అనిల్ కుమార్ రెడ్డి గారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు ఈకార్యక్రమంలో దాతబీ- బండారి శివకుమార్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు రవి వర్ధన్ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు సీనియర్ నాయకులు బండార సుజాత తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎడిటోరియల్

## జైలుకెళ్ళిన ప్రతీ వారూ సీఎం అయిపోరా ?

భారత దేశం అంటేనే సెంటిమెంట్ కి నిలయం. ఇక్కడ చెడ్డ పనిచేసిన వాడిని అయినా శిక్ష వేస్తూంటే జనాలు ఎమోషన్ అవుతారు. అయ్యో అనుకుంటారు. ఎన్ని తప్పులు చేయనీ జైలుకు వెళ్ళాడంటే చాలు సముద్రమంత జాలి చూపిస్తారు. ఇదంతా గత ఏడున్నర దశాబ్దాల రాజకీయ తెరపైన సాగిన చిత్ర విచిత్రం. దానికి తగినట్లుగానే ఆనాడు ఇందిరాగాంధీని జైలులో పెట్టారని ఆమెను మళ్ళీ బంపర్ మెజారిటీతో జనాలు గెలిపించారు. కేవలం రెండేళ్ళ కాలంలో ఇందిరాగాంధీ హయాంలో జరిగినన్ని తప్పులు కొట్టుకుపోయాయి. ఎమర్జెన్సీ చీకటి బాధాలూ వెనక్కి వెళ్ళాయి. అదే వరసలో చాలా మందిని రాజకీయంగా వేధించినా ఇబ్బంది పెట్టినా జనాలు మాత్రం వారిని అక్కున చేర్చుకుని అందలం ఎక్కించడం పరిపాటిగా మారింది. లాలూ ప్రసాద్ ని జైలు పాలు చేస్తే ఆర్జేడీ మరింత బలపడింది తప్ప ఎక్కడా ఇబ్బంది పడలేదు. జయలలితను జైలుపాలు చేస్తే జనాలు జేజేలు పలికి ఆమెకు వరసగా రెండు సార్లు అధికారం అప్పగించారు. తెలుగునాట చూస్తే వైఎస్ జగన్ జైలుకి వెళ్ళారన్న కారణంతో ఆయన పట్ల సానుభూతి పెరిగింది. అదే 151 సీట్లతో సీఎం గా చేయడానికి దోహదపడింది అని అంటారు. తెలంగాణాలో రేవంత్ రెడ్డి కూడా జైలుకు వెళ్ళి వచ్చిన తరువాతనే సీఎం అయ్యారు. రీసెంట్ టైం లో చంద్రబాబు కూడా జైలుకు వెళ్ళి వచ్చారు, సీఎం అయ్యారు. ఈ మధ్యనే జరిగిన జార్ఖండ్ ఎన్నికల్లోనూ అక్కడ జైలుకు వెళ్ళి వచ్చిన హేమంత్ సోరేన్ ని జనాలు ఎన్నికల్లో మరోసారి గెలిపించి సీఎం గా చేశారు. ఇవన్నీ చూసిన వారు ఢిల్లీ ఎన్నికల్లో కూడా కచ్చితంగా అరవింద్ కేజ్రీవాల్ గెలుస్తారని అనుకున్నారు. దానికి కారణం ఆయన జైలుకు వెళ్ళి వచ్చారు. లిక్కర్ స్కాం లో కొన్నాళ్ళ పాటు ఆయన జైలు జీవితం గడిపారు. దాంతో జైలు సెంటిమెంట్ ఆయనకూ వర్తిస్తుందని అనుకున్నారు. కట్ చేస్తే ఢిల్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ ఓడిపోవడమే కాకుండా కేజ్రీవాల్ కూడా తాను పోటీ చేసిన ఢిల్లీ శాసనసభ నియోజకవర్గంలో ఓటమి పాలు అయ్యారు. దీంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. పైగా చాలా మంది పోస్టింగులు కూడా దీని మీద పెడుతూంటే నెటిజన్లు అదే స్థాయిలో కామెంట్స్ పెడుతున్నారు. అరెస్ట్ అయిన ప్రతి వాడు సీఎం అయిపోడు....ఉన్న ఎమ్మెల్యే సీట్ కూడా ఓడించారు ఢిల్లీ ప్రజలు అంటూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టింగ్ తెగ వైరల్ అవుతోంది. దాని అడుగున లెసన్ టూ తెలంగాణా అని కూడా ఉంచారు. అంటే తెలంగాణాలో ఇపుడు కేసులు అరెస్టులు అని కొంత రచ్చ సాగుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ బీఆర్ ఎస్ నాయకులను అరెస్ట్ చేయాలని చూస్తోందని జైలికి వెళ్తే తమకే మంచిదని ఆ పార్టీలో భావిస్తున్నారు అని చర్చ సాగింది. కానీ ఇపుడు ఢిల్లీ ఫలితాలు చూసిన తరువాత అరెస్టులు చేసినా జైలు పాలు అయినా జనాల తీ కచ్చితంగా ఉంటుందని తెలుస్తోంది అంటున్నారు. తీర్పు ఈ విధంగా రావడానికి కారణం న్యూ జనరేషన్ ఓటర్లు ఎమోషన్స్ ని పక్కన పెట్టి అసలు విషయాన్ని చూస్తున్నారు అని అంటున్నారు. అంటే సానుభూతి పాలిటిక్స్ కి కాలం చెల్లినట్లేనా అన్న చర్చ కూడా సాగుతోంది. మొత్తానికి అది కేజ్రీవాల్ తోనే మొదలు కావడం అంటే ఆప్ కి మా చెడ్డ రోజులు వచ్చినట్లే అంటున్నారు.

## నవ మల్లెతీగ సాహిత్య మాస పత్రిక డైరీ 2025 ఆవిష్కరణ



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ స్థాయిలోనిభవానిపురం ఎన్డీయే కార్యాలయంలో శనివారం నవ మల్లెతీగ సకుటుంబ సాహిత్య మాసపత్రిక 2025 నూతన సంవత్సర డైరీను ఆవిష్కరించారు .నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ,రచయిత యేమినేని వెంకటరమణ ఆధ్వర్యంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా నిలుస్తూ... నిరంతరం ప్రజలకు సమాచారం చేరవేస్తున్న విలేకరుల కృషి అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వెంట్రప్రగడ ఫణి కుమార్, తిరుమల శెట్టి నాగేశ్వరరావు, హరి ప్రసాద్ రెడ్డి కూటమినేతలు దాడి అప్పారావు, ముదిగొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారి అఖండ నామ సంకీర్తన జరగాలి

### అన్నమయ్య కళాక్షేత్ర పీఠం పీఠాధిపతులు విజయ శంకర్ స్వామి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరు పతి తరహాలో 365 రోజులు బెజ వాడ కనక దుర్గ మ్మ సన్ని ధిలో అమ్మవారి సంకీర్తన భజన కోలాటం ఏర్పాటు చేయాలని విజయ శంకర్ స్వామి సూచించారు.హిందూ ధర్మ పరిరక్షణ ప్రచార యాత్రలో భాగంగా అన్నమయ్య జానపద కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామి వారి ఆశీస్సులతో విజయవాడ ఎండోమెంట్ కమిషనర్ కి మరియు దుర్గా మల్లేశ్వర దేవస్థానం కార్యనిర్వహణాధికారి కి విజ్ఞప్తి చేశారు.శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో తిరుపతి తరహాలో 365 రోజులు అమ్మవారి సంకీర్తన భజన కోలాటం ఏర్పాటు చేయటం కోసం మరియు ప్రతిరోజు ఆరు బృందములచే 12 గంటలపాటు అమ్మవారి సంకీర్తన చేయుటకు అనుమతి కోరుతున్నామని కోలాటాలు బృందాలు కోరారు. ఈ భజన కోలాట బృందములకు వేదిక దర్శనము అన్న ప్రసాదము మరియు వసతి దారి ఖర్చులు దేవస్థానం వారే ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారుఅన్నమయ్య జానపద కళాక్షేత్రం విజయవాడ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి చిన్నారులే రేపటి శాస్త్రవేత్తలు

### ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్
### సెయింట్ జేవియర్ స్కూల్ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి):-** నేటి చిన్నారులే రేపటి శాస్త్రవేత్తలు అని, దానికి అనుగుణంగా వారికి విద్యా బోధనలు చేయాలని అన్నారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. ఇబ్రహీంపట్నంలోని సెయింట్ జేవియర్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ను శాసనసభ్యులు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జలవిద్యుత్ ప్లాంట్లు, అణు విద్యుత్ ప్లాంట్లు, బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, చమురు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, సహజ వాయువు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, సౌర విద్యుత్ ప్లాంట్లు, పవన శక్తి విద్యుత్ ప్లాంట్ల ద్వారా విద్యుత్తు ఉత్పాదన జరుగుతుందని విద్యార్థులకు వివరించారు. ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ యూనిట్లకు సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థిని, విద్యార్థులు తమదైన శైలిలో అనేక పరికరాలు తయారు చేసి ఈ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ లో ఉంచారు. వారి ప్రయోగాలను శాసనసభ్యులు కృష్ణప్రసాద్ వీక్షించారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ఘనంగా సన్మానించారు. స్కూల్ అధినేత డాక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభా పాఠవాలు,సృజనాత్మకత ఇలాంటి ప్రదర్శనల ద్వారా మరింత వెలుగులోకి వస్తాయని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యత పెంచే విధంగా బోధన జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ప్రవీణ, ప్రిన్సిపల్ వాణి, ఇంచార్జ్ సురేష్,కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, కౌన్సిలర్లు చుట్టుకుదురు శ్రీనివాస్,చనుమోలు నారాయణ,గోపాల్ రావు, నాయకులు ఫణి,సైదులు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మారాలి

### టెక్నాలజీ పై ఆర్కే కళాశాలలో వర్క్ షాప్




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 08 (వార్తా ప్రభ ప్రతినిధి):-**మండల పరిధిలోని ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐఎంఎల్,డిఎస్ మరియు సాండ్సేస్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. మెషిన్ లెర్నింగ్ మరియు డేటా ఇంజనీరింగ్ పేరుతో సదస్సు నిర్వహించారు. ఏఐఎంఎల్ మరియు డేటా సైన్స్ విభాగాధిపతి షేక్ షాబజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సు కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం సదస్సు ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే రామకృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో అత్యంత వేగంగా మారుతున్న టెక్నాలజీని భవిష్యత్తుకు అనుగుణంగా ఎలా ఉపయోగించుకోవాలో ఇలాంటి సదస్సుల ద్వారా విద్యార్థులకు అవగాహన వస్తుందని అన్నారు. మనిషి జీవితంలో టెక్నాలజీ కూడా భాగమైందని దాన్ని సరైన రీతిలో ఉపయోగించుకున్నప్పుడు దుష్ఫలితాలు ఉండవని అన్నారు. టెక్నాలజీ ద్వారా చెడు కాకుండా మంచిని స్వీకరించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ రకాల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐ సాయిరాం,కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి కోటేశ్వరరావు, ఇతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలలో మానసిక ఉల్లసానికి,శారీరక ధారుఢ్యానికి క్రీడలు దోహదం

● ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ● నారాయణ ప్రీమియర్ లీగ్ 2024-25 పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి):-**క్రీడలు పిల్లలలో మానసిక ఉల్లసానికి,శారీరక ధారుఢ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. ఇబ్రహీంపట్నం వి.టి.పి.ఎస్ ఏ కాలనీ మైదానంలో నారాయణ ప్రీమియర్ లీగ్ 2024-25 స్పోర్ట్స్ మీట్ పోటీలను శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. జాతీయ జెండాను ఎగురవేశారు. శాంతి కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. నారాయణ స్కూల్స్ వెస్ట్ జోన్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లసానికి, శారీరక ధారుఢ్యానికి దోహదపడతాయన్నారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. పిల్లలు స్పోర్ట్ లో పాల్గొనడంతో వారిపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. వారి మానసిక స్థితిని మెరుగు పర్చుతుందన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించాలన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారికి నారాయణ పాఠశాల యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో నాయనా విద్యా సంస్థల జిఎం వి. విజయ్ భాస్కర్ రెడ్డి,రమాదేవి,ఏ జి ఎమ్ బి.హరీష్,కో ఆర్డినేటర్ వాణి,హైస్కూల్ కో ఆర్డినేటర్ శివరామ కృష్ణ, టిడిపి కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, కౌన్సిలర్లు చుట్టుకుదురు శ్రీనివాస్, చనుమోలు నారాయణ, నాయకులు రావి ఫణి, సైదులు,ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పామూరు టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదిన వేడుకలు





**కనిగిరి ఫిబ్రవరి 8 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ అభివృద్ధే అజెండాగా చేసుకొని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు టిడిపి శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య,మండల తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు,పామూరు పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా, బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్, మొబీనా మౌలాలి, ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, మెంటా నరసింహారావు, షేక్ హాజీ గౌస్, పందిటి హరీష్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి-ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**వత్సవాయి ఫిబ్రవరి 8 (వార్తప్రభ)**కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగ శనివారం వత్సవాయి గ్రామంలో కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , పిల్లి మాణిక్యరావు పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు, చిట్టూరి సుభాష్, ఆవుల రామారావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్రా ఫార్మసీ విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళిక పై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 08 (వార్తా ప్రభ ప్రతినిధి):-**విద్యార్థులు సరైన సమయంలో అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని క్లినికల్ రీసెర్చ్ అధినేత కొయ్య గౌతం కుమార్ తెలిపారు. మండల పరిధిలోని నిమ్రా ఫార్మసీ కళాశాలలో శనివారం నాడు కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్మెంట్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో గౌతమ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కోర్స్ ముగిసిన వెంటనే అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వాటి ద్వారా భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని తెలిపారు. మెట్టు మెట్టు ఎదుగుతూ, సరైన ప్రణాళిక ఏర్పాటు చేసుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. భవిష్యత్ ప్రణాళిక, అవకాశాల ఎంపిక లాంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ మోహన కృష్ణ, రవికుమార్, కళాశాల అధ్యాపక బృందం ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదినం సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో

## పాల్గొన్న దారపనేని,బైరెడ్డి





**కనిగిరి ఫిబ్రవరి 8 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, నిత్యం ప్రజలతో మమేకమై ఉంటూ, ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు ఆరోగ్యంపై భరోసా కల్పిస్తూ, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే స్వర్గీయ ఎన్టీఆర్ నానుడిని నిజం చేస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి జయరామిరెడ్డి వెంకటేశ్వర స్వామికి బంగారు ఉంగరాన్ని బహుకరించారు. టి ఎన్ ఎస్ వి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కలువాయిలో ఘనంగా బీజేపీ సంబరాలు



**కలువాయి ఫిబ్రవరి 08 (వార్తాప్రభ)** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా శనివారం కలువాయి మండల బస్టాండ్ సెంటర్ నందు మండల బారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దండు పెంచలయ్య అధర్వంలో టపాసులు పేల్చి స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన నచ్చి రాష్ట్రాలలో విజయదెందుకు మోగిస్తున్న తరుణంలో ఢిల్లీ గడ్డపై భారతీయ జనతా పార్టీ జెండా 27 ఏళ్లు పట్టిందని ఇది సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘనతేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చేజర్లలో బిజెపి ఘనంగా సంబరాలు

**చేజర్ల ఫిబ్రవరి 08 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని బస్టాండ్ నందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో అఖండ విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కుంకు బాలయ్య నాయుడు వావిలేరు ఆంజనేయులు అల్లంపాటి నారాయణ రెడ్డి బత్తల కృష్ణయ్య గొల్లపల్లి దళిత నాయకులు కొమ్మల ప్రసాద్ పాల్గొన్నారు.



# మీ చిన్నారుల ఆరోగ్యం, భవిష్యత్తు మీ చేతుల్లోనే

- ఆనాటి చందమామ రావే..జాబిల్లి రావే...గోరుముద్దలు నేటి పిల్లలకు దూరం
- టి వి లు, వాట్సాప్ పిల్లలు ఆరోగ్యానికి అవరోధాలు
- ప్రముఖ తల్లీ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీదేవి

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆడజన్మకి సంపూర్ణ సార్ధకత చేకూర్చే గర్భధారణ ఎంతో పవిత్రమైన ప్రకృతి వరం అలాంటి సమయంలో ఆడదానిజీవితంలో మొదటి 1000 రోజులు (ప్రెగ్నెన్సీ కాలం 270 రోజులు ం పిల్లలు పుట్టాక 365 ం 365 ) రోజులు అంటే మొత్తంగా 1000 రోజులు మనిషి యొక్క జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. గర్భధారణ కన్నా ముందే ఉన్న మహిళ యొక్క ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనదని ఇటీవల మహిళల అవగాహన కార్యక్రమాల్లో ప్రముఖ తల్లీ పిల్లలు వైద్యులు డాక్టర్ శ్రీదేవి చాలా విలువైన విషయాలు గర్భిణీ స్త్రీలకు సమగ్రమైన సమాచారాన్ని వివరించారు.మహిళ తగినంత బరువు మరియు ఎత్తు లేకపోతే బిడ్డ తక్కువ బరువుతో పుట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఎత్తు తక్కువగా ఉంటే బిడ్డ యొక్క మెదడు పనితీరు తక్కువగా ఉంటుంది. బరువు, ఎత్తు తక్కువగా ఉన్నప్పుడు కౌమారంలో బరువు, ఎత్తు పెరిగేందుకు 2 వ అవకాశం ఉంటుంది. తగినంత పోషకాహారం తీసుకోవడం వలన ఈ రెండవ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు ?బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. వారు బీపీ, మధుమేహం వంటి వ్యాధులతో బాధపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే కౌమార దశలో ఉన్న ఆడపిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే వచ్చే తరాలు ఆరోగ్యంగా ఉంటారు. మహిళకు రక్తహీనత ఉంటే ప్రీ టర్మ్ బేబీ పుట్టే అవకాశం ఉంటుంది. అంతేకాక అబార్షన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డాక్టర్ శ్రీదేవి వివరించారు.మహిళలు వేధింపులకు గురైతే వారి జన్యువులలో మార్పులు జరిగి పుట్టబోయే పిల్లల పై ప్రభావం పడుతుంది. కనుక భావి తరాలను అందించే తల్లుల శారీరక ఆరోగ్యమే కాకుండా వారి మానసిక ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలన్నారు.సహజ ప్రసవంలో పుట్టిన పిల్లలు ఎక్కువ ఆరోగ్యంగా ఉంటారు. ?పుట్టగానే గంటలోపే అమ్మ పాలు పట్టించాలి. సిజేరియన్ అయినా కూడా పుట్టిన గంట లోపే అమ్మ పాలు తాగించాలి. వయస్సుకు తగిన టీకాలు వేయించాలి. క్రమం తప్పకుండా సమయానికి టీకాలు వేయించడం తోపాటు వారు తగినట్లుగా పెరుగుతున్నారా లేదా అని గమనించాలి. గవర్నమెంట్ ఇచ్చే టీకా పుస్తకం లో పెరుగుదల గురించి వివరాలు ఉంటాయి. వాటిని గమనించి అవసరమైతే పిల్లల డాక్టర్ సలహా తీసుకోవాలన్నారు.వారితో బాగా మాట్లాడాలి, వారి ప్రతిస్పందనను గమనించాలి. ?6 నెలలు నిండిన తర్వాత ఘనాహారము మొదలు పెట్టాలి. ఉప్పు సంవత్సరం వరకు వాడకూడదు. ?పంచదార, బెల్లం, పటిక బెల్లం, తేనె వంటివి రెండు సంవత్సరాల వరకు పెట్టకూడదని ఆమె హితవు పలికారు.మొబైల్, టీవీ మొదలైనవి రెండు సంవత్సరాల వరకు చూపించకూడదు. ఎందుకంటే మొదటి రెండు సంవత్సరాలలో పిల్లల మెదడు 70 శాతం వరకు పెరుగుతుంది. ప్రతి సెకనుకు 700 కనెక్షన్లు ఏర్పడతాయి. ఉదాహరణకు ఒక 5 నిమిషములు టీవీ కాని మొబైల్ గాని చూపిస్తే 2.1 లక్షల కనెక్షన్లు లోపిస్తాయి. మనిషి జీవితంలో మొదటి 1000 రోజులు ఎంత ముఖ్యమో తెలుసుకోవాలన్నారు. పిల్లలకు ఆహారం తినిపిస్తున్న తల్లులు ఈ రోజుల్లో సెల్ ఫోన్లు, టి వి లు చూపిస్తున్నారు. అది సరయిన పద్దతి కాదు.ఒకప్పుడు చందమామ రావే జాబిల్లి రావే అంటూ తల్లులే ఎంతో లయబద్ధంగా పాటలు పాడుతూ ఆరుబయట చిన్నారులతో గుజ్జనకూడు తినిపించేవారు.



ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నేటి తల్లులు తమ బిడ్డల ఆరోగ్యాన్ని చేజేతులా వారే చెడుమార్గం పట్టిస్తున్నారు. గర్భస్థ శిశువు గా ఉండగా ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. బాహ్య ప్రపంచంలో కి వచ్చాక కూడా అంతే జాగ్రత్తగా చూసుకోవాలని డాక్టర్ శ్రీదేవి సలహా ఇచ్చారు.

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చొరవతో విలియంపేటలో తీరిన త్రాగునీటి కష్టాలు



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 8 (వార్తప్రభ)**పురపాలక సంఘ పరిధిలోని 14 వార్డు విలియంపేట ప్రాంతంలో త్రాగునీటి సమస్యను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కు స్థానికులు పదిరోజుల క్రితం తెలియజేశారు. విలియంపేట ప్రాంతానికి అధికారులు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తో కలిసి వెళ్లి త్రాగునీటి సరఫరా పై స్థానికులను అడిగి తెలుసుకున్నారు టెక్నికల్ ఇష్యూను పరిష్కరించి త్రాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. జగ్గయ్యపేట పట్టణం 14వ వార్డు విలియంపేటలో గత కొంతకాలం నుండి టెక్నికల్ ఇష్యుతో త్రాగునీరు సరిగ్గా అందక వార్డులోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్ మరియు వార్డులోని ప్రజలు కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తాతయ్య అధికారులతో కలిసి కూర్చుని టెక్నికల్ ఇష్యూ పై చర్చించి త్వరగా పరిష్కరించి వార్డులోని ప్రజలకు సత్వరమే త్రాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. టెక్నికల్ ఇష్యూ సమస్యను పరిష్కరించి శనివారం విలియంపేటకు త్రాగునీటి సమస్య లేకుండా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి మంచినీరు వస్తున్నాయా అని వారిని అడగగా ఇప్పుడు నీటి కొరత లేదు గతంలో కంటే కూడా ఇప్పుడు సరిపడా నీళ్లు వస్తున్నాయని వారు సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా వారు త్రాగునీటి కష్టాలు తీర్చిన శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తుల అణిచివేతకు డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు



**కృత్తివెన్ను ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి)**నాటు సారా స్థావరాలు జూద కార్యకలాపాలు బహిరంగ మద్యపానం ఎక్కడ జరిగిన డ్రోన్ టెక్నాలజీ సహాయంతో పసిగడతామని హెచ్చరించిన కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఐపీఎస్ బందరు డిఎస్పి చప్పడి రాజా పర్యవేక్షణలో పెడన సీఐ కె నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నాటుసారా స్థావరాలపై కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు మెరుపు దాడి చేశారు కృత్తివెన్ను ఎస్ఐ ఏ. పైడి బాబు తన సిబ్బందితో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని డ్రోన్ సహాయంతో కృత్తివెన్ను మండలం నిడమర్రు పంచాయతీలోని మడ అడవుల్లో రహస్య ప్రాంతాల్లో నాటు సారా స్థావరాలను గుర్తించి 500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ సందర్భంగా కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఐపీఎస్ నాటు సారా స్థావరాలు బహిరంగ మద్యపానం జూదం మొదలైన ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు కృష్ణాజిల్లాలో స్థానం లేదని అటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన ఎడల వాటిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## ఘనంగా 39వ హనుమాన్ వార్షికోత్సవం

**జగ్గంపేట ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి)** బూరుగుపూడిలో సత్కళవాహిని వారిచే హనుమాన్ చాలీసా పారాయణము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,రాజకీయ నాయకులు పెదకాపు వారి బృందంతో జరిగిన ఈ మహత్తర భీష్మ ఏకాదశి పర్వదినం న శ్రీ ఆంజనేయుని కృపకు పాత్రుడై,హనుమంతుని దర్శనం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని డాక్టర్ తురగా సూర్యారావు ఆనందం వ్యక్తం చేశారు.



## ప్రమాదాలకు గేట్లు ఎత్తిన నేషనల్ హైవే అధికారులు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 9 (వార్తప్రభ)**పక్కోడి ప్రాణం పోతే మనకి ఏంటి. మన ప్రాణం కాదు కదా. ఉండేవాడు ఉంటాడు. పోయేవాడు పోతాడు.అనే నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు నేషనల్ హైవే సిబ్బంది. దీనికి ఒక చక్కటి ఉదాహరణ. నేషనల్ హైవే పై షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఫుడ్ ప్లాజా వద్ద చాలాసార్లు అక్కడ ఉన్నటువంటి డివైడర్ల కారణంగా ఎంతోమంది ప్రాణాలను కోల్పోయి కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డ సంఘటనలు అధికారులకు తెలియనిది కాదు. వీటన్నింటినీ గ్రహించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ప్రమాదాలను నివారించాలనే దృఢ సంకల్పంతో వాహన చోదకులకు, ఫుడ్ ప్లాజా లో భోజనాలు చేయడానికి వచ్చిన ప్రయాణికులు ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోకుండా శాసనసభ్యునిగా గెలిచిన కొద్ది రోజులకి ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా చొరవను చూపిస్తూ డివైడర్లను పూర్తిస్థాయిలో మూయించిన సంగతి తెలిసినదే. ప్రస్తుతానికి డివైడర్లు మూసివేశారు వాహన చోద కుల ప్రాణాలు భద్రంగా ఉన్నాయి అని ప్రజలు భావించే లోపులోనే. మామూళ్ల మత్తులో మునిగిన నేషనల్ హైవే సిబ్బందికి ముట్టిన ముడుపులతో ప్రమాదాలకు తమ వంతు కృషిగా తెరలేపారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ సిపిఐ



పార్టీ కార్యదర్శి అంబోజీ శివాజీ, పట్టణ కార్యదర్శి జూ నెబోయిన శ్రీనివాసరావు లు మాట్లాడుతూ. తెరిచిన డివైడర్లను తక్షణమే మూసివేయకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డివైడరును మూసే వరకు కూడా ఉధృత స్థాయిలో ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.

# ఇది ప్రజా ప్రభుత్వం

**సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్**
**వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 8 (వార్తప్రభ)**ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఏర్పడిన ప్రభుత్వం ఇది, అని ఇది ముమ్మాటికి ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నమని చెప్పారు. వత్సవాయి మండలం గ్రామంలోని ముగుపర్తి కోటేశ్వరావు ఇంటి ఆవరణలో వత్సవాయి మండలంలోని అన్ని గ్రామాల ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమం ప్రజా గ్రీవెన్స్ శనివారం నిర్వహించారు. ప్రజా దర్బార్ లో లింగాల గ్రామం వద్దగల మునేరు బ్రిడ్జి నూతనంగా నిర్మించాలని కోరారు. త్రాగునీటి సమస్య,పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసం, గ్రామాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణానికి అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా స్మశాన వాటికలలో డెవలప్మెంట్ ను కోరారు.ఇంటి బిల్లులు పెండింగ్లో ఉన్నవి వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వా నిర్లక్ష్య పాలన కారణంగా గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి అన్నారు. గ్రామాల్లో తాగునీరు పారిశుద్యం విద్యుత్ వంటి కనీసం మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రగతికి పరిశోధనలే కీలకం




**విజయవాడ పశ్చిమ,ఫిబ్రవరి 8:(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ ప్రగతికి శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధనలే కీలకమని పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేసారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో కెబిఎన్ కళాశాల ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ శాఖలు సంయుక్తంగా 'ఫంక్షనల్ అండ్ స్మార్ట్ మెటీరియల్స్' అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. రెండవరోజు సదస్సులో సర్దార్ పటేల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, టెలి కమ్యూనికేషన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ సెల్ ఫోన్ నుంచి అంతరిక్ష ప్రయోగాల వరకు జరుగుతున్న పరిశోధనలు సమాజం మీద చూపిస్తున్న ప్రభావాన్ని వివరించారు. వస్తు సేవల వినియోగంలో సాంకేతిక ఆవిష్కరణల ప్రభావాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించి తీరు విద్యార్థులను ఆకట్టుకుంది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ యూనివర్సిటీ ఆఫ్ టార్టు ప్రొఫెసర్ ఎం జి బ్రిక్ అంతర్జాల మాధ్యమం ద్వారా ఇమ్యూనిటీస్ అయాన్స్ ఇన్ సాలిడ్స్ థియరీటికల్ మోడలింగ్ ఆప్టికల్ ప్రాపర్టీస్ అనే అంశంపై ప్రసంగించారు. రెండు రోజుల పాటు జరిగిన సదస్సుల్లో వివిధ వివిధ విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన 60 మంది పరిశోధకులు పత్ర సమర్పణ చేసారు. ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణ రావు, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్. రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు పాల్గొన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ వి.రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె కిరణ్ కుమార్, రసాయన శాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ ఓ శైలజ, ఎలక్ట్రానిక్స్ విభాగం అధిపతి ఆర్ ఉదయ్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ కు అభినందనలు.



**గిద్దలూరు,ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి):** గిద్దలూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ కు అభినందనలు తెలిపిన ఉద్యోగ సంఘ నాయకులు. సురేష్ కుమార్ గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాచర్ల గేటు దగ్గర సమస్యగా ఉన్న ట్రాఫిక్ నియంత్రణ, తరచుగా దొంగతనాలు జరుగుతున్న పట్టణ వీధులలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, మిస్సింగ్ కేసులను ఛేదించడంలో, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో, కాలేజీ మరియు పాఠశాల విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడంలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గిద్దలూరు పట్టణంలోని ఉద్యోగ సంఘ నాయకులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, ఓ. వెంకటయ్య , యం.వినోద్ కుమార్, ఓబులేష్ మరియు యాదవ్ జేఏసి సంఘ నాయకులు రాజయ్య, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కి ధన్యవాదాలు తెలిపారు.

## కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదినం సందర్భంగా వెంగమాంబ అమ్మవారి పల్లకి మోసిన దారపనేని



**కనిగిరి ఫిబ్రవరి 8 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా నరవాడ గ్రామంలో వెలసి ఉన్న జగన్మాత శ్రీ శ్రీ శ్రీ వెంగమాంబ అమ్మవారి పల్లకిని శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, టి ఎన్ ఎస్ వి జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు భక్త బృందం తాళ్లూరు శ్రీనివాసులు, తాళ్లూరు రమాదేవి , తాళ్లూరు స్నేహ, తాళ్లూరు సౌజన్య తాళ్లూరు సుఖేష్ మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి పల్లకి మోశారు. కనిగిరి నియోజకవర్గం అహర్నిశలు అభివృద్ధి వైపు పయనింప చేస్తూ, నిత్యం ఉచిత వైద్య శిబిరాలతో వృద్ధులకు ఆరోగ్యం పై భరోసా కల్పిస్తున్న శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వెంగమాంబ అమ్మవారి దేవస్థానంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేరు మీద దేవస్థానం ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేరుమీద వేదమంత్రాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అర్చకులు దారపనేని చంద్రశేఖర్, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, పోక నాయుడు బాబు లకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## లక్ష రూపాయల చెక్కు అందజేసిన చెన్నప్పశెట్టి ట్రస్టు



**కలువాయి ఫిబ్రవరి 08 (వార్తాప్రభ)** పెంచలకోన అనుబంధ ఆలయాలలో ఒకటి అయిన కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో వెలసియున్న అచ్యుత స్వామి దేవస్థానానికి చెన్నప్పశెట్టి ట్రస్ట్ తరుపున అందే విరాళాన్ని ట్రస్ట్ ప్రెసిడెంట్ లక్కాకుల హైమావతి లక్ష రూపాయల చెక్కుని పెంచలకోన ఆలయ కమిటి సభ్యులు లక్ష్మీ నారాయణకి శనివారం అందచేయడం జరిగింది.

## అవినీతి పార్టీలకు ఓటర్లు చరమగీతం పాడారు

**ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఢిల్లీలో బీజేపీ అఖండ విజయం సాధించడంపై విజయవాడలో కూటమి నేతలు సంబరాలు చేసారు.. శనివారం భవానిపురంలోని శివాలయం సెంటర్ చౌరస్తాలో ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. బిజెపి జెండాలను పట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఢిల్లీలో బీజేపీ గెలుపు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో పెరిగిన అభివృద్ధి ఫలితంగానే ఢిల్లీలో భారీ మెజారిటీ సాధించడం జరిగింద న్నారు. అవినీతి పార్టీలైనటువంటి ఆమ్ ఆద్మీ, వైసిపి లకు ప్రజలు చరమగీతం పాడారన్నారు.బీజేపీ విజయం ప్రతి ఒక్క కార్యకర్తదని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్డీయే కూటమి నేతలు యేదుపాటి రామయ్య, భోగవల్లి శ్రీధర్, వేంపలి గౌరి శంకర్, మాదాల రమేష్, కోలపల్లి గణేష్, పైలా సురేష్,పోతిన భేసు కంటేశ్వరుడు, రెడ్డిపల్లి రాజు, సోమేశ్వరరావు, సత్యసాయి ఉమాకాంత్, పెద్దపల్లి స్వాతిరావు, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజా విజయం

**-తిరువూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు**

**విస్సన్నపేట ఫిబ్రవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ దేశ రాజధాని ఢిల్లీలో సాధించిన విజయం ప్రజా విజయం అని తిరువూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావు అన్నారు .ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.భారతీయ జనతా పార్టీ విసన్నపేట మండల అధ్యక్షులు గంగిశెట్టి మధు, మాజీ మండల అధ్యక్షురాలు తోకల సుమ, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మురుగుల ప్రసాద్, ముత్తంశెట్టి వంశీ, బిజెపి నాయకులు అబ్బినేని బాబు, తాళ్ల వెంకట శ్రీనివాసరావు, మేడా కమలాకర్, తోకల శంకర్, పిల్లి యలమందరావు, దేవి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



# గుడివాడలో వైభవంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**గుడివాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** స్థానిక కోతి బొమ్మ సెంటర్‌లోని శ్రీ రమా సహితసత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో శనివారం భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత వేద పండితులు వల్లూరి రామకృష్ణ, సాతులూరి అనిల్‌కుమార్‌లు దేవస్థానంలో భక్తులతో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. స్వామివారు వెన్నపూస అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము మూడు గంటల నుండి మూడు గ్రుపులుగా నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాల్లో 600 మంది దంపతులు పాల్గొన్నారు.

# పుట్టినరోజును వృద్ధుల మధ్య జరుపుకోవడం హర్షణీయం



**గుడివాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** పుట్టినరోజు వేడకలను అడంబరం నిర్వహించడం కంటే వృద్ధుల మధ్య నిర్వహించడం అభినందనీయమని బిజెపి పార్టీ నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) అన్నారు. శనివారం స్థానిక బేతవోలు, మందపాడు లోని వృద్ధుల అశ్రమంలో చిన్నారి లిషిత పుట్టినరోజు సందర్భంగా ఫ్రూట్స్, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పిల్లలకు చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా సేవ చేయడం నేర్పించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో లంక రాంబాబు, లిషిత కుటుంబ సభ్యులు, ఆర్కే వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో భాజపా నాయకుల సంబరాలు..

● ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి, సుపరిపాలనకే ఢిల్లీ ప్రజలు ఓటర్లు పట్టం కట్టారు..



**గుడివాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో గుడివాడలోని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠం కైవసం చేసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. పట్టణంలోని నెహ్రూ చౌక్ సెంటర్ లో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీరాజబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శలంకాయల లీల కుమారి లు మాట్లాడుతూ దిల్లీలో ప్రజలతో నిబద్ధతో శ్రమించి భాజపాను గెలిపించారనీ, ఈ విజయం ప్రజలకే చెందుతుందని పేర్కొన్నారు. సుపరిపాలన, మౌలిక వసతుల కల్పన, కాలుష్య రహిత యమునను ప్రజలంతా ఆశించారని, పేదలకు ఇళ్లు, శుభ్రమైన తాగునీటి వసతులను కోరుకున్నారని అన్నారు. కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా భాజపాపై తిరుగులేని విశ్వాసం ఉంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఒకటవ పట్టణ అధ్యక్షులు కేకేడి ప్రసాద్, రెండవ పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, పూర్వ అధ్యక్షులు ఎర్రపోతు అర్జున్, నందివాడ అధ్యక్షులు వాసుపల్లి రాంప్రసాద్, రూరల్ అధ్యక్షులు శీలం శంకర్రావు, జనరల్ సెక్రటరీ మేక శీను, నల్లబోయిన మోహన్, చందు ఆంజనేయులు, పుట్టి వెంకటేశ్వరావు, పద్మావతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గంగాస్నానం



**గన్నవరం,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళా లో గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు శనివారం పవిత్ర గంగ స్నానం ఆచరించారు. ఆయన తో పాటు మంత్రి కొల్లు రవీంద్ర, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, టీడీపీ సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమా ర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బాలకృష్ణ గురూజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షం గా ఉండాలని, గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్లాలని గంగమ్మ కు పూజలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ సంగమంలో పవిత్ర స్నానం చేసే అవకాశం లభించడం ధన్యమైన అనుభూతి ఇచ్చింద న్నారు. ప్రయాగరాజ్ విమానాశ్రయంలో 8 గంటల పాటు ఓపికగా వేచిచూసిన తర్వాత పవిత్ర జలాల్లో అడుగు పెట్టిన వెంటనే, ఆ దీర్ఘ నిరీక్షణ వల్ల వచ్చిన అన్ని అలసటలు పూర్తిగా తొలిగిపోయాయన్నారు. అవి లోతైన శాంతి, ఆధ్యాత్మిక తృప్తితో మారిపోయాయని ఈ అనుభవం ఎంతో మానసికంగా పునరుతేజపరిచేలా, ఆనందదాయకంగా అనిపించిందన్నారు. ప్రతి వేచిచూసిన క్షణం సార్థకమైనదిగా మారిందని తన భావాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం బెంగుళూరు నుండి ప్రత్యేక విమానంలో ప్రయాగ్ రాజ్ కు వెళ్లిన విషయం తెలిసిందే. కాగా శనివారం ఉదయం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ని ప్రయాగ్ రాజ్ ఎయిర్ పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్దిసేపు ముచ్చటించి అనంతరం గవర్నర్ ను సన్మానించారు.

# ఢిల్లీ పీఠాన్ని బిజెపి దక్కించుకోవడం హర్షనీయం -కొల్లి నాగేశ్వరరావు

● ఈ విజయంతో కమలం గ్రాఫ్ మరింత పెరిగింది



**జి.కొండూరు,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఢిల్లీ పీఠాన్ని బిజెపి దక్కించుకోవడం హర్షనీయమని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు, బిజెపి స్టేట్ టీచర్ సెల్ కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు అన్నారు.ఈ విజయంతో 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడిందని తెలిపారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి ఘన విజయం సాధించటంతో కమలం గ్రాఫ్ మరింత పెరిగిందన్నారు. ఢిల్లీ ప్రజలు గొప్ప తీర్పునిచ్చారని కొనియాడారు.బిజెపి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం దేశానికి అందిస్తున్న సుస్థిరపాలన సమగ్రాభివృద్ధి తమకూ కావాలని ఢిల్లీప్రజలు కోరుకున్నారు కాబట్టే బిజెపి కి ఘనవిజయం దక్కిందన్నారు.ఇంతటి ఘనవిజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజల కు కొల్లి నాగేశ్వరావు శుభాకాంక్షలు తెలియజేశారు.దేశాన్ని విజయ పథం దిశగా నడిపించుటానికి ఈగెలుపు కీలకంగా మారనుందని పేర్కొన్నారు.

# విధిరాతకు తలవంచిన పేదలు...రెండు నెలల్లో కుమార్తె పెళ్లి అనగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధం



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం పంచాయితీ పరిధిలోగల గౌడ పాలెం గ్రామంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు పూర్తిస్థాయిలో కాలిపోయింది ఆ ఇల్లు తాటాకు ఇల్లు కావటం చే అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే కాలి బూడిదైపోయినట్లు స్థానికులు తెలిపారు అంతర్వేది పుష్కరాల కారణంగా తమ కుమార్తె వివాహ కార్యక్రమాన్ని వాయిదా వేసుకుని రెండు నెలల తర్వాత జరిపించాలని ఆశపడిన ఆ పేద తల్లిదండ్రులకు విధి నిరాశనే మిగిల్చి వారిని కన్నీటి సంద్రంలో ముంచివేసింది వారి కుమార్తె యొక్క వివాహానికని ఇంట్లో దాచిన బంగారం మరియు మూడు లక్షల రూపాయల సొమ్ము వారి విలువైన ఆస్తి పత్రాలు మరియు ఇతర పరికరాలు కాలిపోయాయి ఈ రీతిగా సుమారు 7 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని సదరు కుటుంబ యజమాని కన్నీటి పర్యంతమయ్యాడు తమను ఆదుకోవాల్సిందిగా ప్రాధేయపడ్డాడు అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబానికి ఆపన్న హస్తం అందించాల్సిందిగా స్థానికులు కోరారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే రాము నూతన ఒరవడి..

● గ్రీవెన్స్ నిర్వహిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

● ప్రతి సమస్యను పరిష్కరించడమే నా లక్ష్యం.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, గుడివాడ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్ లోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో.. పట్టణం లోని 1, 15, 36 వార్డుల ప్రజానీకం, టిడ్కో కాలనీ వాసులు మరియు పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి.. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కొంత సమయం పడుతుందని తనను కలిసిన వారితో ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రతి సమస్యను శక్తి వంచన లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయనను కలిసిన వారికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేటి నుండి ప్రతి శనివారం ప్రత్యేకంగా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. గత 20 ఏళ్ల నిర్లక్ష్యానికి పట్టణ పరిధిలో వేలాది సమస్యలు పేరుకుపోయాయనీ, ఈ క్రమంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. నేను ఉన్నా లేకున్నా 365 రోజులు ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజలు తమ సమస్యల అర్జీలను ఇవ్వవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి వార్డ్ నాయకులు కంచర్ల సుధాకర్, వేశిపోగు ఇమ్మనుయెలు, దాసు శ్యామ్, లోయ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక నిలయంగా గుడివాడ.. ఎమ్మెల్యే రాము

● శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :**గుడులకు నిలయమైన గుడివాడ ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక గణేష్ నగర్ కాలనీలో అత్యంత వైభవంగా జరిగిన త్రిశక్తి త్రిమూర్త స్వరూప శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి నూతన ఆలయ మరియు విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పాల్గొన్నారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య దేవస్థానంలో ప్రతిష్టించిన



దేవతామూర్తుల విగ్రహాలకు ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, హోమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాముకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందచేయగా.. దేవస్థాన కమిటీ పెద్దలు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గుడులకు నిలయమైన గుడివాడలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో వైభవోపేతంగా జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, యక్కలి మణిదీప్, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వారి కలయిక అ'పూర్వం

● యల్.బి.ఆర్.సి.ఇ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం







**మైలవరం,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా విచ్చేసిన కో ఫౌండర్ మరియు హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు విదేశాలలోఉన్నతమైన ఉద్యోగాలను నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.పూర్వ విద్యార్థులు వీలున్నప్పుడు కళాశాలకు విచ్చేసి ప్రస్తుత విద్యార్థులకు తగు సలహాలు, అనుభవాలను పంచుకోవాలని కోరారు కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద రెడ్డి ఆన్ లైన్ లో మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమ ని పూర్వ విద్యార్థిని, విద్యార్థులు దేశ, విదేశాల నుంచి వచ్చి వారి విలువైన సలహాలను పంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండవ శనివారం ను "పూర్వ విద్యార్థుల దినోత్సవం"గా జరుపుతున్నామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ యల్.బి.ఆర్.సి.ఇ విద్యార్థిని, విద్యార్థు లు వివిధ రంగాలలో ఎంతో ప్రతిభ కనపరుస్తున్నారని, వివిధ స్దాయిలలో కంపెనీ యజామాన్యాలు, వారి ప్రతినిధుల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నందుకు ఆనందంగా ఉన్నదని తెలిపారు.అనంతరం కళాశాల కు విచ్చేసిన పూర్వ విద్యార్థిని, విద్యార్థు లు తాము పనిచేస్తున్న కంపెనీలోని అనుభవాలను తమ అధ్యాపకుల ముందు వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమం లో 2000-2004 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ మరియు మిగతా సంవత్సరాల వివిధ విభాగాలకు చెందిన 350 మంది కి పైగా పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, హాజరయ్యారు.విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా టి.అనిల్ రాజు వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, వివిధ విభాగాలకు చెందిన కో ఆర్డినేటర్లు, స్టూడెంట్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# మువ్వల సవ్వడితో పులకించిన నాట్య క్షేత్రం..





**అవనిగడ్డ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** శ్రీ అఖిలభారత కూచిపూడి నాట్య కళా మండలి నిర్వహణలో కార్యదర్శి పసుమర్తి మృత్యుంజయ శర్మ పర్యవేక్షణలో కూచిపూడి నాట్య క్షేత్రంలో రెండు రోజులు పాటు నిర్వహించే శ్రీ సిద్దేంద్రయోగి జయంతి నాట్యోత్సవాలు శనివారం. సాయంత్రం అంగరంగవైభవంగా ప్రారంభమైనాయి. శ్రీ అఖిలభారత కూచిపూడి నాట్య కళామండలి కార్యదర్శి మృత్యుంజయ శర్మ విద్యార్థులు ధృతి హర్షిత వెన్నెల జాబిలిలచే సాంప్రదాయ పద్ధతిలో కూచిపూడి పూర్వరంగం అంశాలను నిర్వహించారు. అలాగే మల్లాది రజిని రచించగా గండిభట్ల శ్రీనివాస వెంకటశాస్త్రి స్వర కల్పన చేసిన స్వీయ నృత్య దర్శకత్వంలో రూపొందించిన కూచిపూడి భాగవతుల ప్రశస్తి అంశం ప్రదర్శించారు. నాట్య సన్నిధాలయవిద్యార్థినిలు (వైజాగ్) సంజన, లాస్య నందినిలు దండిభొట్లసోదరులురచించిస్వరకల్పనచేయగా నాట్యాచార్య హరి రామ్మూర్తి నృత్య దర్శకత్వంలో రూపొందిన లలిత ప్రవేశ దరువు అంశాన్ని ప్రదర్శించారు. అలాగే రామదాసు కీర్తన, తిల్లానా ప్రదర్శించారు. నృత్య దీక్షాలయ(హైదరాబాద్) విద్యార్థులు ఎస్వి దీక్షితులు, సృష్టినిధి పాహిమాం బృహనాయక(స్వరగతి), దండిభొట్లసోదరులు రచించి స్వరకల్పన చేయగా వెంకట దీక్షితులు కొరియోగ్రఫీలో రూపొందిన అనుగ్రహితం (గురు స్తుతి) అంశాన్ని ప్రదర్శించారు బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ గ్రహీత నాట్యాచార్య వేదాంతం సత్య నృసింహశాస్త్రి పర్యవేక్షణలో కూచిపూడి వారి సాంప్రదాయ భామాకలాపం ను ప్రదర్శించారు. సత్యభామగా టి ఎస్ ఎస్ వైష్ణవి, శ్రీకృష్ణనిగామద్దూరి మానస సూత్రధారి మాధవి గా సత్య నృసింహశాస్త్రిలు ప్రదర్శించిన ఈ అంశం పండిత పామరులను ఆకట్టుకుంది కూచిపూడి భాగవతులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కళాకారులకు అతిథులను సత్కరించారు

**పాస్‌పోర్టు పోయినది**

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, గుణదల రైల్వేస్టేషన్, ఎస్ఎల్‌వి అమరావతి గ్రాండ్, సన్‌రైజ్ మెడోస్, ఫ్లాటు నెం.సి-402వు, డోరు నెం.49-4-21 కాపురస్తుడు ఉల్లిపాలేపు వెంకట సత్యనారాయణ గారి కుమారుడు ఉల్లిపాలేపు శ్రీనివాసరావు అను నేను ది.05-02-2025వ తేదీన గుణదల నుండి ఎస్ఎల్‌వి అమరావతి గ్రాండ్‌లో మా ఇంటివద్దకు బైక్‌పై వెళ్తుండగా పాస్‌పోర్టు నెం.Z6377505, విజయవాడలో ది.26/04/2021వ తేదీన జారీచేసిన పాస్‌పోర్టు మరియు పర్సు ఉన్న కవర్ మార్గమధ్యంలో జారిపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 7382552977

# మల్లవోలు లో శ్రీ భావన ఋషి భద్రావతి దేవి ఆలయం ప్రారంభం



**పెడన,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలోని గూడూరు మండలం మల్లవోలులో శ్రీ భావన ఋషి బద్రావతి దేవి నూతన ఆలయం ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో శనివారం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిగినది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# అధికారులకు రీకాల్ పద్ధతి ఉండాలి



**విస్సన్నపేట,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో స్మశాన వాటిక భూములకు రిజిస్ట్రేషన్లకు అనువుగా ఉంచి పట్టాలిచ్చినట్టుగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటి రుణాలు తీసుకునేందుకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు సులువు మార్గం వంటి సంఘటనలు జరిగినప్పుడు సంబంధిత అధికారులను బదిలీ అయిన వారిని రీకాల్ పద్ధతిలో పిలిచి జరిగిన తప్పులు సరి చేయించాలని సర్వత్ర కోరుతున్నారు.

# కళ్యాణ స్టేజ్ వద్ద సంప్రోక్షణ స్థల శుద్ధి హోమం



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి దగ్గర లో ఏర్పాటు చేసిన కళ్యాణ స్టేజ్ వద్ద శనివారం నుండి సోమవారం వరకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవమునకు కళ్యాణ స్టేజ్ వద్ద సంప్రోక్షణ స్థలశుద్ధి హోమము జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కిశోర్ కుమార్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమా దేవస్థానం సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం అయినది.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రేరణ తరగతులు..



**గుడివాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వారి ఉత్తర్వుల మేరకు గుడివాడ డివిజన్ సాంఘిక సంక్షేమ వసతి గృహాలు గుడివాడ, దోకిపర్రు, నందివాడ వసతి గృహాలకు సంబంధించిన 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు గుడివాడ సాంఘిక సంక్షేమ అధికారి శాఖ అధికారిని పద్మ శ్రీ ఆధ్వర్యంలో ప్రేరణ తరగతుల నిర్వహించగా విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి రెడ్ క్రాస్ సెక్రటరీ భవిరి శంకర్ నాథ్, విశ్రాంత విశ్రాంత డైట్ కళాశాల ప్రధానాచార్యులు ఎంవిజీ ఆంజనేయులు, ఏకేటిపి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, నలంద హై స్కూల్ గణిత ఉపాధ్యాయులు సత్యనారాయణ విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల వ్రాసే విధానంలో మెలకువలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నందివాడ దోకిపర్రు వసతి గృహాల సిబ్బంది పాల్గొనగా అతిధులను సత్కరించారు.

## పత్రికా ప్రకటన

గౌరవ 1 వ అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ అఫ్ 1st క్లాసు, మచిలీపట్టణం వారి కోర్ట్ లో CC.NO: 249/2019 U/s 138 of NI Act% కేసు లో ముద్దాయిగా ఉన్న సింగరాజు సుధా మైధిలి జ్యోస్న D/o SGWE పీటర్, వయసు 38 సం"రాలు, హిందూ, D.NO:15/551/2 శ్రీనివాస్ నగర్ కాలనీ, బైపాస్ రోడ్, మచిలీపట్టణం. అను వారి పై పై తెలిపిన గౌరవ కోర్ట్ వారు sec 82 and 83 Cr.P.C Proceedings జారి చేసినందున సదరు ముద్దాయి ఎక్కడ ఉన్న ఈ పత్రికా ప్రకటన చూసి తేది 17.03.2025 న ఉదయం 10:30 గం॥లకు 1వ అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ అఫ్ 1st క్లాసు మచిలీపట్టణం న హాజారు కావలిసిందిగా తెలుపుతూ మరియు వారి యొక్క ఆచూకి తెలిసిన వారు చిలకలపూడి CI అబ్దుల్ నబీ గారికి 8332983789 తెలియపరచవలసిందిగా కోరడమైనది.

**కోర్టు వాయిదా తేది: 17.03.2025: ఉ: 10:30 గం॥**

**-ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ చిలకలపూడి పి.ఎస్**

# విస్తృత జనజాగృతితో నవోదయానికి కృషిచేద్దాం..

- ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- సమన్వయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయండి
- ప్రచార సామగ్రితోపాటు డిజిటల్ మెటీరియల్‌నూ రూపొందించాలి
- నెఫ్రాలజిస్టు, డయాలసిస్ సేవలు నిరాటంకంగా కొనసాగాలి
- సీకేడీ నివారణ, నియంత్రణ సమన్వయ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఎ.కొండూరు కిడ్నీ వ్యాధుల ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ.. వివిధ శాఖల సమన్వయంతో విస్తృత జనజాగృతి కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో నివారణ, నియంత్రణ పరంగా భవిష్యత్తు కార్యాచరణపై సమన్వయ సమావేశం జరిగింది. క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) కేసులపై ఈ ఏడాది జనవరి 18న జీజీహెచ్‌లో స్పెషలిస్టు వైద్యులతో పాటు గ్రామీణ నీటి సరఫరా, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ, వ్యవసాయం, డ్రగ్ కంట్రోల్, ఎక్సైజ్, కాలుష్య నియంత్రణ తదితర శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలు, వచ్చిన సూచనలపై తాజా సమావేశంలో చర్చించి, ఇకపై చేయాల్సిన పనులపై మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీల్చే గాలిలో యురేనియం, కాడ్మియం, ఆర్సెనిక్ తదితర ఆనవాళ్లు ఏమైనా ఉన్నాయా? అనేదాన్ని నిర్ధారించేందుకు 20 రోజుల్లోగా పరీక్షలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా నెఫ్రో టాక్సిక్ మెటల్‌కు సంబంధించి సాయిల్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే గ్రామీణ నీటి సరఫరా శాఖ ఒకవైపు సురక్షిత తాగునీటిని అందిస్తూనే మరోవైపు భూగర్భ జలాల నమూనాలను భార, హానికర మూలకాలపై ఐసీఎంఆర్, ఏఎన్‌జీఆర్‌యూ ల్యాబ్స్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నందున ఇళ్ల ఆవరణల్లోని నీటి వనరుల నమూనాలను కూడా పరీక్షించాలని సూచించారు. ఒకవైపు శాస్త్రీయ శోధనలు నిర్వహిస్తూనే ఈలోపు 3,600 గృహాలున్న 15 తండాలతో పాటు తండాయేతర ప్రాంతాల్లోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ ఇప్పటికే నవోదయం ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతోందని.. వీటిని విస్తరించాల్సిన అవసరముందన్నారు. కాపుసారాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ వంటివి వాడకుండా చూడటం తదితరాలపై ప్రచార సామగ్రిని, డిజిటల్ కంటెంట్‌నూ రూపొందించాలని ఆదేశించారు. వినూత్నంగా కళాజాత ప్రదర్శనలు ఏర్పాటుచేయాలన్నారు. అదేవిధంగా నెఫ్రాలజిస్టు, డయాలసిస్ సేవలు నిరాంటకంగా షెడ్యూల్ ప్రకారం కొనసాగేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, జీజీహెచ్ నెఫ్రాలజీ విభాగాధిపతి సీహెచ్ నాగేశ్వరరావు, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ విద్యాసాగర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## దేవదాయ ధర్మదాయ శాఖ

## శ్రీ అహింసా సాంప్రదాయ సేవా హాస్పటల్, మెయిన్ రోడ్, గుడివాడ

**షాపు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన**

దేవదాయ ధర్మదాయశాఖ, కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం మెయిన్ రోడ్ లో గల శ్రీ అహింసా సాంప్రదాయ సేవా హాస్పటల్ నకు చెందిన ఈ దిగువ షెడ్యూల్‌నందు గల షాపు అద్దె లైసెన్స్ హక్కునకు స్వాధీన పరచిన కాలం నుండి 3 సంవత్సరములు కాలపరిమితికి గాను ది. 18-02-2025 మంగళవారం ఉదయం 11 గంటలకు సదరు సంస్థ కార్యాలయము వద్ద కార్యనిర్వహణధికారి వారిచే లీజుకు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తిగలవారు ఈ వేలం పాటలో పాల్గోనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం | షాపుకు ధరవత్తు | హామి |
|---|---|---|---|---|
| 1. | 15-53-23/2 | 11×15 | 25,000/- | హెచ్చు పాటదారుడు పాట అయిన అనంతరం 6 నెలల అద్దెను అడ్వాన్స్ గా చెల్లించవలెను రూ. 1,00000/- విలువ గల ఆస్థిని హామిగా ఇవ్వవలెను. |

**ముఖ్యమైన షరతులు :-**

1. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్ లీజు గాని, వెరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
2. హెచ్చుపాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్ధములు గాని పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
3. సదరు బహిరంగవేలంపాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపును వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.

గుడివాడ
ది.07-02-2025

ఇట్లు :
**వి. సుధాకర్**
కార్యనిర్వహణాధికారి

# డిల్లీలో భాజపా విజయం అమలాపురంలో సంబరాలు



**అమలాపురం,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** డిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్ సంబరాలు జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీ వేమా, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిల్లీ ప్రజల అవినీతి ఆమ్ ఆద్మీ పాలనకు చమర గీతం పాడారని అన్నారు. అనేక స్కాం లకు పాల్పడిన అరవింద్ కేజ్రీవాల్ ను డిల్లీ ప్రజలు మట్టికరిపించారని అన్నారు. 27 ఏళ్ల తర్వాత సంవత్సరాల నిరీక్షణ దేశ రాజధాని లో బీజేపీ జెండా ఎగురవేసిందని అన్నారు. డిల్లీ ప్రజల ఆప్ ను చీపురు తో వూడ్చేసారని అన్నారు. దేశం నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వంలో ప్రగతి పథంలో దూసుకుపోతోందని అన్నారు. డిల్లీ ప్రజల అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ కన్వీనర్ ఆకుల వీరబాబు, సీనియర్ నాయకులు ఆర్వీ నాయుడు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ అయ్యల భాషా,జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గోకరకొండ గంగన్న స్వామి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేగి వెంకటేశ్వర రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పసుపులేటి మహాలక్ష్మి, అమలాపురం రూరల్ యువమోర్చా అధ్యక్షుడు బొంతు శివాజీ,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు చిలకమర్రి కస్తూరి, కటికిరెడ్డి తమ్మయ్య నాయుడు,మోకా సుబ్బారావు,ఆదిలక్ష్మి, కాళ్ళకూరి గోపి, యనమదల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 42 మంది బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

- రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి
- పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం మాది
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదని స్థానిక ఎమ్మెల్యే,ఏపీ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక కాకాని నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్యాలయంలో నియోజకవర్గంలోని 42 మందికి సీఎం సహాయనిధి ద్వారా రూ.38 లక్షల 98 వేల 135 రూపాయల చెక్కులను ఎమ్మె ల్యే అందజేశారు.వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొలేని వారికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. సీఎంఆర్‌ఎఫ్ సహాయం పార్టీలకతీతంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో 42 కుక్కల పట్టివేత



**పెడన,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** పెడన పట్టణము లో ప్రజలకు ఇబ్బందికరంగా మారిన 42 కుక్కలను పట్టివేశారు. రోడ్లవెంబడి సంచరిస్తున్న వీధి కుక్కలను నవోదయ వెట్ సొసైటీ విజయవాడ వారు యానిమల్ బర్త్ కంట్రోల్( సంతానోత్పత్తి నియంత్రణ) ఆపరేషన్ చేయించుటకు విజయవాడ తరలించారు. 42 కుక్కలను పట్టుకొని వాటిని విజయవాడ నందు గల ఏబిసి ఏఆర్వి సెంటర్ కు ఆపరేషన్ నిమిత్తం తరలించడం జరిగింది. ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకున్న మున్సిపల్ కమిషనర్ మన్నం గోపాలరావు ను ప్రజలు అభినందించారు.

# డిల్లీ ఎన్నికల ఫలితాలపై బిజెపి సంబరాలు



**నందిగామ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు గాంధీ సెంటర్ లో నిర్వహించారు. చీపురున చీకొట్టారు చేతిని చిదిమేశారు కమలాన్ని వికసింప చేశారు ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి లోనే మనమంతా మన నరేంద్ర మోడీతోనే మేమంతా అని చాటి చెప్పిన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ. నందిగామలో బాణాసంచాలతో మిఠాయిలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు. మీడియా ఇన్చార్జ్ బండారు కేదార్నాథ్ శర్మ. చిరుమామిళ్ల శ్రీనివాసరావు,కొత్త సాంబశివరావు,గోనెల సత్యనారాయణ,బాదర్ల ఆంజనేయులు, ఊటుకూరి సత్యనారాయణ గుప్తా, చిట్టెం వెంకటనారాయణ. తుట రి కృష్ణ.ఎర్ర గొర్ల లక్ష్మణ్. మురుమూరి శివ. డాక్టర్ సత్యనారాయణ. వెంకటేశ్వరరావు, ఆంజనేయులు,స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ ప్రాణాంతకం - ఆర్టీవో పద్మావతి



**నందిగామ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సంధర్భంగా శనివారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయము నందు హెల్మెట్ ధరించి, గాంధీ సెంటర్ మీదుగా అనాసాగరం వరకు ఆర్డిఓ అధికారుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో ఎం పద్మావతి మాట్లాడుతూ హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడము వలన కలిగే లాభాల గురించి, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ కు అనుగుణంగా వాహనాలు నడపాలని ఆర్టీవో తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి యం. పూర్ణిమ మాట్లాడుతూ ఆర్టీవో ఆఫీసు మరియు చందర్లపాడు ఆటో స్టాండ్ నందు ఆటో డ్రైవరు లకు అవగాహన సదస్సు నిర్వహించామని, ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకూడదని, ఓవర్ స్పీడ్ గా వాహనమును నడపకూడదని, డ్రైవరు లు యూనీఫార్మ్ లో ఉండవలెను అని, వాహనములకు సంబందించిన పత్రాలు ఫోర్స్ లో ఉంచుకొనవలెను. మద్యం సేవించి వాహనములు నడపకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మోటార్ వాహన డీలర్లు , గౌస్ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీస్, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి లో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- పాల్గొన్న సీనియర్ నాయకులు



**ఆగిరిపల్లి,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి పట్టణంలో నూజివీడు నియోజకవర్గంలో ఈనెల 27వ తారీఖున జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ప్రైవేట్ స్కూల్స్ లో ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించిన ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టినేని శివరామకృష్ణ, నక్కన బో యిన వేణు,దొండపాటి ఏసుపాదం,ఆగిరిపల్లి టౌన్ అధ్యక్షులు పామర్తి నరసింహారావు, చౌటపల్లి విక్టర్ బాబు, ఆరేపల్లి శ్రీనివాసరావు, మడుపల్లి గోపాల కృష్ణ నిర్వహించగా సదర కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ పరిశీల నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్ గింజపల్లి రమేష్ పాల్గొనడం జరిగింది. స్థానిక ఎస్వి పబ్లిక్ స్కూల్లో ఉపాధ్యాయులను కలిసి ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించవలసినదిగా అభ్యర్థించడం జరిగింది ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిరుద్యోగుల నిరుద్యోగ సమస్యల పట్ల ఎంతో అవగాహన ఉన్న నాయకుడు మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని సమర్థవంతమైనటువంటి నాయకుడు రాజేంద్ర ప్రసాద్ ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఘనవిజయం చేకూర్చమని ఎమ్మెల్సీ ఓటర్లను అభ్యర్థించడం జరిగింది చంద్రబాబు నాయకత్వంలో నిరుద్యోగులకు త్వరలో నిరుద్యోగ భృతి కల్పించడం జరుగుతుంది అని అదే విధంగా ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రకటించిన అతి ముఖ్యమైన హామీ 22 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పారిశ్రామిక విధానం రూపకల్పన జరుగుతుందని ప్రతి నిరుద్యోగిని ఒక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడం చంద్రబాబు గారి నాయకత్వంలో జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది నిరుద్యోగ సమస్యను రూపుమాపి ప్రతి నిరుద్యోగి ఉపాధి కల్పించడమే చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని తెలుగుదేశం ప్రభుత్వం బాధ్యత అని ప్రతి హామీది కూడా నిలబెట్టుకోవడం జరుగుతుంది అని రాజశేఖర్ గౌడ్ తెలియజేయడం జరిగింది.

# రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి విశాఖ ఉక్కునే వాడండి..

- విశాఖ ఉక్కుకి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతకి రాష్ట్ర ప్రభుత్వం అండదండలు గా ఉండాలి
- ప్రభుత్వ రంగ కాంట్రాక్టర్లు, ప్రైవేటు కాంట్రాక్టర్లు విశాఖ ఉక్కునే వాడాలి

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** విశాఖ ఉక్కు రాష్ట్ర సరిహద్దు దాటకుండా సుమారు ఐదు దశాబ్దాల క్రితం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో దాన్ని కాపాడుకోడానికి ఉద్యమాలు చేపట్టి ఎందరో ప్రాణత్యాగం చేసిన ప్రైవేటు పరం కాకుండా చేయాలనే ఆలోచనలు ఆనాటి ఉద్యమం స్పూర్తితో తిప్పికొట్టిన వారెందరో....ప్రభుత్వాలు మారినా... నిర్ణయాలు మారినా.. అన్నింటినీ తిప్పికోట్టిన ఘనత మన ఆంధ్రులదే....ఏదేమైనా ప్రైవేటు దేగలు చూపులు తప్పుకొని రాజకీయ పార్టీల,నాయకుల కుయుక్తులు దాటుకుని ఏ ప్రజలైతే ఉక్కుసంకల్పంతో విశాఖ ఉక్కు కాపాడుకొన్నారో...అదే ఉక్కు కర్మాగారం నేడు అప్పుల ఊబిలో చిక్కుకొని ఉనికిని కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసి వూపిరి పోసింది. అదే ఉక్కు కర్మాగారం పూర్తి స్థాయిలో జవజీవాలు పుంజుకోవాలంటే ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం తమ వంతుగా కీలకమైన నిర్ణయాన్ని తీసుకోవాలి. అదేంటంటే రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ ,ప్రైవేటు భవనాలు, ప్రాజెక్టులు,రోడ్లు నిర్మాణానికి,ఇన్నర్ రింగు రోడ్లు,జాతీయ రహదారిపై పై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి విశాఖ ఉక్కునే వినియోగించాలనే జీ ఓ ని జారీ చేయాలి. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమరావతి రాజధాని నిర్మాణంకి విశాఖ ఉక్కునే వాడాలి. చంద్రబాబు నాయుడు కల సాకారం కావడానికి తీసుకోవలసిన జాగ్రత్తల్లో మొట్ట మొదట అంశం విశాఖ ఉక్కు కావాలి. 33 వేల ఎకరాల్లో నిర్దేశించి చేపట్టే



ప్రభుత్వ పరమైన కట్టడాలు, ప్రాజెక్టుల కోసం సుమారు కోట్లాది మెట్రిక్ టన్నుల ఉక్కు వాడాల్సి ఉంటుంది. దీని కోసం ఇతర రాష్ట్రాల్లో తయారయ్యే ఉక్కు కొని మన రాష్టానికి తరలించడం దానికోసం కోట్లాది రూపాయలు జి ఎస్ టి చెల్లింపు, రవాణా ఖర్చులు తడిసి మోపెడయ్యే అవకాశం ఉంటుంది. అలా కాకుండా అస్సలు మన రాష్ట్రంలో ఉన్న విశాఖ ఉక్కుకి దాని సామర్థ్యం ప్రకారం ముడిసరుకు (ఖనిజం) మనమే తెప్పించుకుని రాష్ట్రంలో నిర్మాణ రంగానికి సరిపడే స్థాయిలో ఉత్పత్తి చేసుకోవాలి. అప్పుడే ప్రైవేటు రంగ కోరల్లో చిక్కకుండా కేంద్ర ప్రభుత్వం అందించే సహకారానికి మన వంతుగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని చాటి చెప్పగలం.

# తనదైన శైలిలో అనునిత్యం పనులను పర్యవేక్షిస్తున్న ఎస్ఐ అర్జున్



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో తనదైన శైలిలో పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ఎదురవుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కళ్యాణ మహోత్సవం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలంటే ముందుగా పసిష్టంగా మరియు చాలా భద్రతగా ఉండాలి అంటే పోలీసు వారి అవసరం ఎంతో ఉంది. అవసరాలకు తగ్గట్టే పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ ఎంతో కష్టపడుతున్నారు అంటూ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు తన క్రింది స్థాయి ఉద్యోగులతో ఆరా తీసుకుంటూనే తనే ప్రత్యక్షంగా ప్రతి ఒక్క పనిని దగ్గర ఉండి చూసుకున్నట్లు సమాచారం దీనిపై భక్తులు మరియు క్రింది స్థాయి ఉద్యోగులు పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ ను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు.

# అంకమ్మ వెండి తాపడం కు 1 లక్ష విరాళం



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** శ్రీ విశ్వజిత్ రాణే గోవా వాస్తవ్యులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము లో వున్న అంకమ్మ అమ్మవారికి వెండి తాపడం నిమిత్తం. రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా ఆలయ వేద పండిత్ దిలీప్ ద్వారా సహాయ కార్యనిర్వహణా ధికారి తిరుమ లేశ్వరరావు కి అందజేశారు, అనంతరం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రాసాదాలు అందజేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి గెలుపు మన లక్ష్యం

- తిరువూరు ఎమ్మెల్యే కూలికపూడి



**విసన్నపేట,ఫిబ్రవరి 8 (వార్తాప్రభ) :** ఏ కొండూరు మండలం లోని కంభం పాడు గ్రామములో వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ నెల 27 వ తారీఖు జరగనున్న ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్ట పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు అఖండ విజయాన్ని ఆకాంక్షిస్తూ మండల నాయకులు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సారధ్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిట్టా బత్తిన శ్రీనివాసరావు(చిట్టి బాబు), ఎమ్మెల్సీ ఎలక్షన్స్ పరిశీలకులు దేగల ప్రభాకర్ ( ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్) గ్రాడ్యుయేట్ మేధావులు మండల పార్టీ నాయకులు వివిధ హెూదాలలో వున్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఒక్క ఎంఎల్ సి ఓటర్ ను 3 సార్లు కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరాలి అని రాజేంద్ర ప్రసాద్ గెలుపు నిరుద్యోగులకు చాల అవసరం అని చెప్పారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188